


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 14 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 108 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మూసీ కాల్వలకు సాగునీటి విడుదల 18న?

- మూసీ జలాశయం
- మూసీ కాల్వలకు సాగునీటి విడుదల 18న?
- అధికారుల నిర్ణయం

కేతేపల్లి, జూలై 13 (అక్షరం న్యూస్) ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు కుడి,

➢ 2వ పేజీలో..

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత

- వైవిధ్య పాత్రలు, విలక్షణ నటనతో ప్రత్యేక గుర్తింపు
- కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట
- ఆదివారం తెల్లవారుజామున ఇంట్లోనే తుదిశ్వాస
- ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తి



హైదరాబాద్, జూలై 13 అక్షరం న్యూస్)

ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూశారు. ఆయన వయసు 83 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోట మృతికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. 1942 జూలై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో జన్మించిన కోట శ్రీనివాసరావుకు చిన్నతనం నుంచి నటనపై మక్కువ. 1968లో రుక్మిణిని వివాహం చేసుకున్న ఆయనకు ఇద్దరు కుమార్తెలు కాగా, కుమారుడు కోట ప్రసాద్ 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రంగస్థల కళాకారుడైన కోట చదువు పూర్తయ్యాక భారతీయ స్టేట్‌బ్యాంకులో క్యాషియర్‌గా కొన్నాళ్లు పనిచేశారు.

**'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి..**

1978లో వచ్చిన 'ప్రాణం ఖరీదు' సినిమాతో కోట నటుడిగా

➢ 2వ పేజీలో..

## నేటి నుంచి కొత్త రేషన్‌కార్డులు

- తిరుమలగిరి సభలోలాంఛనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధికంగా కొత్త కార్డులు
- ఇకపై నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రకటించిన ప్రభుత్వం





నల్లగొండ జూలై 13 అక్షరం న్యూస్)

కొత్త రేషన్‌కార్డుల పంపిణీ సోమవారం నుంచి ప్రారంభంకానుంది. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో సోమవారం సాయంత్రం జరిగే సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు.

జాతీయ ఆహారభద్రతా చట్టం రూపొందించి అమలులోకి వచ్చిన సందర్భంలో ఆహార?భద్రతా కార్డులను అందజేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అడపాదడపా ఒకటి, రెండుతప్ప విస్తృత స్థాయిలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగలేదు. పాత కార్డుల్లో కొత్త కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, అదేవిధంగా కుటుంబాలు విడిపోయిన తర్వాత కొత్త కుటుంబాలకు రేషన్‌కార్డుల పంపిణీ జరగకపోవడంతో ఎన్నికల్లో ఇది ప్రధాన అంశం గా మారింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టింది. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందు కు వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. వెరిఫికేషన్ ప్రక్రియ ను సైతంనిర్వహించి కొత్తకార్డులు అందించేందుకు రంగం సిద్ధం చేశారు.

**పాత, కొత్త దరఖాస్తుల నుంచి వడపోత**

కొత్త రేషన్‌కార్డులను ఈనెల 14 నుంచి అధికారికంగా పంపి ణీ చేయనున్న నేపథ్యంలో అందుకోసం భారీగా వచ్చిన దరఖాస్తులను వడపోశారు. గతంలో మీ-సేవా కేంద్రాల ద్వారా చేసుకు న్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన దరఖాస్తులు, ఇటీవల సేకరించిన దరఖాస్తులను మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇచ్చిన నివేదికల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే పలు ప్రాంతాల్లో కార్డు ఉన్నవారికి, ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్స్‌కు, పట్టణ ప్రాంతాల్లో భవనాలు ఉన్నవారికి, ఐదెకరాల పైచిలుకు భూములు ఉన్నవారికి, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవారికి సైతం రేషన్‌కార్డు ఇస్తున్నారని, దీనిపై మరోసారి పరిశీలన చేయాలనే ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రధానంగా రెవెన్యూశాఖలో వీఆర్‌వోలు

➢ మిగతా 2వ పేజీలో..

## నాగార్జున సాగర్‌కు జలకళ



**నందికొండ, జులై 13 :** (అక్షరం న్యూస్)

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం రిజర్వాయర్ నుండి గత 15 రోజులుగా కొనసాగుతున్న వరద నీటితో నాగార్జుసాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం 550.80 (211.5434 టీఎంసీలు) అడుగులకు చేరుకుంది. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు గాను ఇంకా 40 అడుగుల మేర నీరు చేరవలసి ఉంది. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగితే, నాగార్జునసాగర్ డ్యాం నీటి మట్టం పూర్తి స్థాయికి చేరే లోపే నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు చేపడుతారు. రోజుకు రిజర్వాయర్‌లో 5 అడుగుల మేర నీరు వచ్చి చేరుతుంది. ఇదే విధంగా కొనసాగితే రానున్న వారం రోజులలో నాగార్జునసాగర్ డ్యాం ఎడమ కాల్వ, డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం క్రస్ట్, జలవిద్యుత్ కేంద్రాల ద్వారా 62983 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి ఎస్ఎల్‌బీసి ద్వారా 1650 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతుంది. ఎడమకాల్వ, కుడికాల్వ, జలవిద్యుత్ కేంద్రాల

➢ మిగతా 2వ పేజీలో..

## మహిళా సాధికారతే లక్ష్యం

- నియోజకవర్గానికి ఒక మైక్రో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు
- ఉమడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- అర్హత గల ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క



మంచిర్యాల, జూలై 13 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో మ హిళా సాధికారతే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు వెలుతోందని డిప్యూటీ సీఎం మల్లుబట్టి వి క్రమార్క అన్నారు. మంచిర్యాల నియోజకర్గంలోని వివి ధ మండలాల్లో రూ.100కోట్ల పైచిలుకు అభివృద్ధి పను లకు ఆదివారం ఉప ముఖ్యమంత్రి శంకుస్థాప నలు చేసారు. ఈసందర్భంగా దండేపల్లి మండలం రెబ్బనపల్లిలో రూ.3కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయ నున్న ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్లాంట్‌కు డిప్యూ టి సీఎం, రాష్ట్ర వివిధ శాఖల మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనరసింహ, జూపల్లి కృష్ణా రా వుతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా అ క్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బట్టి విక్రమా ర్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెం దేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్స హిస్తోందన్నారు. వెల్గనూర్ జీపీ పరిధిలోని అందు గు లపేట శివారులో సుమారు 4ఎకారాల విస్తీర్ణంలో రూ.3కోట్ల అంచనా వ్యయంతో ఒక మెగావాట్ సామ ర్థ్యం గల సోలార్ విధ్యుత్ ప్లాంట్‌ను నెలకొల్పుతామ న్నారు. ప్లాంట్ ద్వారా ఐదు వందల నుంచి 5వేల వర కు విధ్యుత్ ఉత్పత్తి జరుగనుండగా రూ.51లక్షల రా బడి వస్తుందన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు కోరిక మేరకు పవర్‌ప్లాంట్‌ను విస్తరించేందుకు కూడా ఆయన హామీ ఇచ్చారు. యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ సూల్స్ ద్వారా బడుగు బలహీన వర్గాల పిల్ల లకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యను అందిస్తామ న్నారు. ప్రతీ నియోజకవర్గంలో మైక్రో ఇండస్ట్రీయల్ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఉ పాధి అవకాశాలను మెరుగుపర్చనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం మహిళా శక్తి క్యాంటిన్లను,

➢ మిగతా 2వ పేజీలో..

## తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోండి

### మండలి ఛైర్మెన్‌కు కవిత ఫిర్యాదు



**హైదరాబాద్ జూలై13** (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తనపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై తీవ్రంగా స్పందించారు. శాసన మండలిలో సభ్యుడిగా ఉన్న మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయని పేర్కొంటూ, ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఛైర్మన్ నివాసానికి వెళ్లి ఫిర్యాదు లేఖతో పాటు, మల్లన్న వ్యాఖ్యల ట్రాన్స్‌క్రిప్ట్ మరియు పెన్ డ్రైవ్‌ను కూడా సమర్పించారు. ఈ విషయాన్ని "ఎథిక్స్ కమిటీకి" రిఫర్ చేయాలని ఆమె కోరారు.

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతున్న నేపథ్యంలో, సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలో నిర్వహించిన బీసీ విజయోత్సవ సభపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారని కవిత పేర్కొన్నారు. చట్టసభ సభ్యురాలిపై ఇలాంటి మాటలు చెప్పిన తీన్మార్ గారి మనస్తత్వం ద్వారా, సామాన్య మహిళల పట్ల ఆయనకు గౌరవం లేదని నిర్ధారించవచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు రాజకీయాల్లో మహిళల ప్రవేశాన్ని తగ్గించేలా ఉన్నాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన కవిత, తమ పార్టీ కార్యకర్తల నిరసనను సమర్థించగా, ఆ తర్వాత జరిగిన గన్‌ఫైర్ ఘటనపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "మాటలకే గన్ ఫైర్ చేస్తారా? నేను మౌనంగా ఉండను. సీఎం వెంటనే స్పందించాలి, లేకపోతే వెనుక మీరు ఉన్నట్లు భావించాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ఫైరింగ్ ఘటనపై

➢ మిగతా 2వ పేజీలో..


## పారిశ్రామిక వాడలో మరో అగ్ని ప్రమాదం

**సంగారెడ్డి జూలై13** (అక్షరం న్యూస్)

సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, పాశమైలారం పారిశ్రామిక వాడలో ఈ ఉదయం జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర ఆందోళన కలిగించి ంది. ఎన్‌వీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వ్యర్థాల నిర్వహణ సమయంలో మంటలు ఆకస్మాత్తుగా వ్యాప్తి పొందినట్లు తెలుస్తోంది. ఘనీభవించిన పొగక్రీడ సెట్టింగ్ను పూర్తి వాతా వరణాన్ని ఆక్రమించింది. పాశమైలా రంలోని సిగాచీ పరిశ్రమ లో జూన్ 30న భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. రియాక్టర్ పేలుడు ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకం తకూ పెరుగుతూ విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 44 మంది కార్మికులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యారు. మృతుల్లో బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. మరో 8 మంది మృతదేహాలు పూర్తిగా కాలిపోవడం వల్ల, మరికొన్ని

➢ మిగతా 2వ పేజీలో..

## మరో మూడు రోజుల్లో వర్షాలు



**హైదరాబాద్ జూలై13** (అక్షరం న్యూస్)

హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు ఈ వర్షాలకు తోడయ్యే అవకాశం ఉంది. వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తోంది. వర్ష ప్రభావం

➢ మిగతా 2వ పేజీలో..

# మూసీ కాల్వలకు సాగునీటి విడుదల 18న?



**మొదటిపేజీ తరువాయి..**

ఎడమ కాల్వల ఆయకట్టులో వానాకాలం పంటల సాగుకు ఈ నెల 18వ తేదీ నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాగునీటి విడుదల ప్రణాళిక కమిటీ (స్కైవమ్) సమావేశంలో ఈ మేరకు అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. 645 అడుగులు (4.46టీఎంసీలు) పూర్తిస్థా యి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్ నీటిమట్టం వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే నాటికి 641 అడుగుల గరిష్ఠ స్థాయికి చేరడంతో నీటి విడుదల చేయాలని ఆయకట్టు రైతుల నుంచి మూసీ అధికారులకు విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ క్రమంలో రైతుల నుంచి వస్తున్న విజ్ఞప్తులతో పాటు ప్రాజెక్టు నిండా నీళ్లు... ఆయకట్టులో కన్నీళ్లు... శీర్షికన ఆంధ్రజ్యోతి మినీలో శుక్రవారం ప్రచురితమైన వార్త కథనాన్ని మూసీ ప్రాజెక్టు అధికారులు హైదరాబాద్‌లో జరిగిన స్కైవమ్ సమావేశం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వలు, ఆయకట్టులో పంటల సాగుకు ఎంత మేర నీరు అవసరమవుతుంది. రాబోయే రోజుల్లో ఎగువ నుంచి వచ్చే నీటి వివరాలపై మూసీ అధికారులతో సమీక్షించిన స్కైవమ్ అధికారులు ఆయకట్టుకు సాగునీటి విడుదలకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే మూసీ నీటి విడుదలలో సెంటిమెంట్ నెంబర్‌గా ఉన్న 18ని కొనసాగించే చర్యల్లో భాగంగా మూసీ అధికారులు ఈ నెల 18 నుంచి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. కొన్నేళ్లుగా మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు యాసంగిలో డిసెంబరు 18వ తేదీన సాగునీటిని విడుదల చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే ఆనవాయితీని ఈ ఏడాది వానాకాలం కూడా అమలు చేయనున్నట్లు తెలుస్తుంది. ఈలోగా ఎగువన సరైన వర్షాలు కురిస్తే వచ్చే వరదలతో ప్రాజెక్టు నీటిమట్టం మరో అడుగు పెరిగి 642 అడుగులకు చేరుతుంది. గత ఏడాది వానాకాలంలో సైతం ప్రాజెక్టు నీటిమట్టం 642 అడుగులకు చేరిన తర్వాత జూలై 25వ తేదీన ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేశారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న మూసీ అధికారులు ఈ నెల 18వ తేదీ వరకు వేచి చూసి 18న ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.

# ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి..**

తెలుగు తెరకు పరిచయమయ్యారు. అయితే, ఉద్యోగ బాధ్యతల కారణంగా ఆ తర్వాత ఐదారేండ్లు సినిమాలకు దూరంగా ఉన్నారు. అయితే, రంగస్థలానికి మాత్రం దూరం కాలేదు. ఈ క్రమంలో 1985లో వచ్చిన టీ కృష్ణ సినిమా 'ప్రతిఘటన' కోటకు నటుడిగా బ్రేక్ ఇచ్చింది. అక్కడి నుంచి ఆయన వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగుతోపాటు తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో ఎన్నో గొప్ప పాత్రలు పోషించారు. ప్రతినాయకుడిగా, హాస్యనటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో వైవిధ్యమైన పాత్రల్ని పోషించి తెలుగువారి అభిమాన నటుడిగా ఎదిగారు. నటజీవితంలో తొమ్మిది నంది పురస్కారాలు అందుకున్నారు.

'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమాకు సైమా అవార్డును కూడా అందుకున్నారు. 2015లో కేంద్ర ప్రభుత్వం ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. 'ప్రతిఘటన', 'అహనా పెళ్లంట', 'బావాబావా పన్నీరు', 'శివ', 'శత్రువు', 'గాయం', 'మామగారు', 'బావ బావమరిది', 'అలెగ్జాండర్', 'లిటిల్ సోల్జర్స్', 'మనీ', 'ఆమె', 'హలోబ్రదర్', 'ఆయనకి ఇద్దరు'.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. సూపర్ స్టార్ కృష్ణ, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, సాయిధరమ్‌తేజ్ ఇలా టాలీవుడ్ అగ్ర, యువ హీరోలతో నటించారు.

### ఎమ్మెల్యేగా ప్రజాసేవ

వాజ్‌పేయికి వీరాభిమాని అయిన కోట 1999లో బీజేపీలో చేరారు. 1999–2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ తర్వాత ఆయన రాజకీయాలకు దూరమయ్యారు.

### మహాప్రస్థానంలో అంత్యక్రియలు

సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. ఫిలింనగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు ఆయన అంతిమయాత్ర కొనసాగింది. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

### కోట మృతికి ప్రముఖుల సంతాపం

తెలుగు సినీ నటుడు కోట శ్రీనివాస్‌రావు మరణం బాధాకరమని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. 750కిపైగా చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా, విలన్‌గా విభిన్న పాత్రలు పోషించిన కోట శ్రీనివాస్‌రావు మరణం తెలుగు సినిమా రంగానికి తీరనిలోటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాలుగు దశాబ్దాల నటనా ప్రయాణంలో అనేక విలక్షణమైన పాత్రలు పోషించిన కోట శ్రీనివాస్‌రావు తెలుగు సినిమా పరిశ్రమపై చెరగని ముద్ర వేసిన గొప్ప నటుడని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. కోట శ్రీనివాస్ మరణవార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాయని సినిమాటోగ్రఫీ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. కోట శ్రీనివాస్‌రావు మృతి ఎంతగానో బాధించిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనరసింహ తదితరులు కోట మృతికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గొప్ప నటుడిని కోల్పోయాం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

వెండితెరపై విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న విలక్షణ నటుడు కోట శ్రీనివాస్‌రావు అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. ఆయన మరణం విచారకరమన్నారు. కోట శ్రీనివాస్‌రావు మృతితో సినిమా రంగం ఒక గొప్ప నటుడిని కోల్పోయిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో మునిగిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నేటి నుంచి కొత్త రేషన్‌కార్డులు

**మొదటిపేజీ తరువాయి..**

లేకపోవడంతో ఆర్ఐలే పరిశీలన బాధ్యతలు చూడడంతో వీఆర్ఏలపై ఆధారపడి లేక రాజకీయ నాయకుల సిఫార్సుల మేరకు అర్హుల జాబి తా తయారు చేసినట్టు పలు మండలాల్లో ఆరోపణలు వస్తున్నా యి. దరఖాస్తులను 13వ తేదీలోగా వందశాతం క్లియర్ చేయాలనే ఒత్తిడిలో అర్హుల పరిశీలనలో పారదర్శకత పాటించలేదనే విమర్శలు వస్తున్నాయి. అర్హులకే రేషన్‌కార్డులు ఇస్తే ఆహారభద్రత చట్టం ప్రయోజనం నెరవేరుతుందని, ఈ దిశగా ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 5.60లక్షల రే షన్‌కార్డులు ఇస్తుండగా, అందులో అత్యధికంగా నల్లగొండ జిల్లాకు సంబంధించినవే 50వేల పైచిలుకు ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో సోమవారం నుంచి కొత్తగా 1.33లక్షల రేషన్‌కార్డులు అందుబాటులోకి రానున్నాయి. వీరందరికీ సెప్టెంబరు కోటా నుంచి రేషన్‌బియ్యం పంపిణీ చేస్తారు. రేషన్‌కార్డులో పేరున్న ప్రతీ లబ్ధిదారుడికి ఆరుకిలోల చొప్పున సన్నబియ్యం ప్రతినెలా ఇస్తారు. సన్నబియ్యం ఇస్తున్నప్పటి నుంచి రేషన్‌బియ్యాన్ని లబ్ధిదారులు ఠంచన్‌గా తీసుకుంటున్న నేపథ్యంలో అర్హులైన కుటుంబీకులు కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

### రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం చేపట్టింది. అర్హులైన వారు, కొత్తగా నమోదయ్యేవారు ఎప్పటికప్పుడు వారి దరఖాస్తులను మీ–సేవా కేంద్రం ద్వారా, లేదా నేరుగా తహసీల్దార్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. వాటిని పరిశీలించి అర్హులని తేలితే కార్డులు జారీ చేస్తాం. ప్రస్తుతం ప్రజాపాలన, మీ–సేవ, ఇటీవల తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితాను రూపొందించి కలెక్టర్ ఆమోదానికి పంపాం. కొత్తగా జారీ అయ్యే కార్డులకు వచ్చే సెప్టెంబరు నెల నుంచి రేషన్ కోటా కేటాయిస్తాం.

| జిలా | పాతకార్డులు | కొత్త కార్డులు | మొత్తం | మొత్తం యూనిట్లు |
|---|---|---|---|---|
| నల్లగొండ | 4,15,040 | 51,060 | 4,66,100 | 16,80,916 |
| సూర్యాపేట | 3,24,165 | 46,965 | 3,71,130 | 11,04,832 |
| యాదాద్రి | 2,16,831 | 35,368 | 2,52,199 | 7,73,871 |
| మొత్తం | 9,56,036 | 1,33,393 | 10,89,429 | 35,59,619 |

# చేనేత, హస్తకళలకు అవార్డుల పంట

### 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి'లో ఏపీకి పది జాతీయ అవార్డులు

### నేడు ఢిల్లీలో స్వీకరించనున్న కలెక్టర్లు: మంత్రి సవిత

అమరావతి, పెనుకొండ టౌన్, జూలై 13 ఒక జిల్లా-ఒక ఉత్పత్తి (ఓడీవోపీ) కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు పది ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు లభించాయని, ఇందు లో చేనేత, హస్తకళలకు ఏకంగా ఏడు అవార్డులు రావడం హర్షణీయమని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత అన్నారు. మరో రెండు అవార్డులు వ్యవసాయ రంగానికి వచ్చాయని. మరో అవార్డు అంతర్రాష్ట్ర విభాగంలో దక్కిందని చెప్పారు. ఈ అవార్డులను సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించే కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, శివరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా ఆయా జిల్లాల కలెక్టర్లు అందుకుంటారని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో మంత్రి సవిత ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ఓడీవోపీకి జాతీయ స్థాయిలో మూడు రాష్ట్రాలు ఎంపిక కాగా.. అందులో ఏపీ కూడా ఉందన్నారు. విజయనగరం జిల్లా నుంచి బొబ్బిలి వీణ, అనకాపల్లి జిల్లా ఏటి కొప్పాక బొమ్మలు, కాకినాడ నుంచి పెద్దాపురం సిల్క్‌శారీ, బాపట్ల నుంచి చీరాల సిల్క్‌శారీ, తిరుపతి నుంచి వెంకటగిరి చీర, నర్సాపురం అల్లికల కుట్లు, శ్రీసత్యసాయి జిల్లా నుంచి ధర్మవరం పట్టు.. అవార్డులకు ఎంపికయ్యాయన్నారు. వ్యవసాయ రంగంలో గుంటూరు మిర్చి, శ్రీకాకుళం జీడిపప్పు చోటు సంపాదించాయని తెలిపారు.

### ఆగస్టు 7 నుంచి చేనేతకు ఉచిత విద్యుత్ పథకం: సిసోడియా

సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వ ప్రోత్సాహం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత చేస్తున్న కృషికి జాతీయ స్థాయిలో దక్కిన అవార్డులు నిదర్శనమని చేనేత, జౌళి శాఖ ప్రత్యేక సీఎస్ సిసోడియా తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లానూ ఓడీవోపీ కింద గుర్తింపు పొందేలా సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డుల ఫలితంగా చేనేత, హస్తకళా ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. కళాకారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించే అవకాశం ఉంటుందని వివరించారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు సిసోడియా వెల్లడించారు.

## తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి..** పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని, తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇది సాధారణ మహిళల హక్కులను పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన నిర్ణయమని కవిత స్పష్టం చేశారు.

## పారిశ్రామిక వాడలో మరో అగ్ని ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** శరీర భాగాలుగా లభించడంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తిస్తున్నారు. పేలుడు ధాటికి కొందరు కార్మికులు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పరిశ్రమలో సరైన అగ్ని భద్రతా చర్యలు లేవని, భద్రతా నిబంధనలను ఉల్లంఘించారని నివేదికలు చెబుతున్నాయి. పాత మిషనరీలను ఉపయోగించడం కూడా ప్రమాదానికి ఆరోపణలు ఉన్నాయి. ఇలా సిగాచీ అగ్ని ప్రమాదం మరిచిపోకముందే తాజాగా మరో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది .

## మరో మూడు రోజుల్లో వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..** ఇప్పటి వరకు రాష్ట్రంలో వర్షపాతం సాధారణ స్థాయికి తగ్గగానే నమోదైంది. రాష్ట్రంలోని 281 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఆందోళనకరంగా 340 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. అయితే రాబోయే రోజుల్లో ఈ పరిస్థితి కాస్త మెరుగుపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ద్రోణి ప్రభావంతో ఈ నెల 16 వరకు రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. గడిచిన 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు, వర్గల్‌లో 3 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో 3 సెం.మీ, నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లెలో 2 సెం.మీ వర్షం పడింది. వాతావరణ శాఖ బహుళ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వాటిలో ముఖ్యమైనవి. నేడు ప్రధానంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని పలుచోట్ల వర్షం కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. ఈరోజు సాయంత్రం లేదా రాత్రి సమయంలో హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. ఈ జిల్లాల్లో తీవ్ర వర్షాలు, ఉరుములు మెరుపులు, గాలి వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. పశ్చిమ, వాయువ్య దిశలో ఉపరితల గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లు వేగంతో వీస్తాయన్నారు.బలమైన గాలుల కారణంగా చెట్లు, విద్యుత్ తీగలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. ప్రజలు ఒంటరిగా బయట ఉండకుండా, మెరుపులు పడే సమయంలో మొబైల్ వాడకూడదని, మరియు తక్కువ ఎత్తులో ఉండాలని సూచించారు .

## నాగార్జున సాగర్‌కు జలకళ

**మొదటిపేజీ తరువాయి..** నీటి విడుదల లేదు. శ్రీశైలంకు 111070 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, డ్యాం 1 క్రస్ట్ గేట్ల ద్వారా 27295 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పెట్రోల్ పంపుల ఏర్పాటు, పెరటికోళ్ల పెంపకం, పాల డైరీ, మహిళ శక్తి భవనాలు ఏర్పాటుతో పాటు రద్దీ ఉ న్న ఖరీదైన ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలు ఏ ర్పాటు చేసేందుకు స్థలాలు ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూ రు చేసి పేదల సొంతింటి కలను సహకారం చేస్తామ న్నారు. రైతుల సంక్షమంలో భాగంగా 70లక్షల రైతు కు టుంబాలకు రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు సాయం అందించామన్నారు. రూ.21వేల కోట్ల రుణమాఫీతో పాటు పంట నష్ట పరి హారం అందించామన్నారు. రాష్ట్రంలో 93లక్షల కుటుం బాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా తమకు ప్రత్యేకమని, ప్రతి పక్షంలో ఉన్నపుడు రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు, తన పాదయాత్రకు బీజం పడింది ఉమ్మడి ఆదిలాబాద్‌లోనే అని గుర్తు చేసారు. ఆకృత్ఞతతో జిల్లాకు ప్రాణహిత -చేవేళ్ల ప్రాజెక్టును తిరిగి బహుమతిగా ఇస్తామన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

అదే విదంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలకు వ డ్డీ లేని రుణాలు మానివేసిందని, తమ ప్రభుత్వం మహిళలను అమితంగా ప్రోత్సహిస్తుందన్నారు. మం చిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లిలో రూ.30 కోట్లతో 210 ఎకరాల్లో ఐటీ పార్కు నిర్మించడం చాలా గొప్ప విషయం అన్నారు. తద్వారా ఈప్రాంత నిరు ద్యోగ యువత కు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభి స్తాయన్నారు. మంచిర్యాల నియోజకర్గంలో ప్రైవేట్ స్కూల్స్‌తో పోటీ పడే విధంగా అత్యాదునిక వసతుల తో ప్రభుత్వ పాఠశాలలను నిర్మించడం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకే సా ధ్యపడిందని కొనియాడారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ అసుపత్రి డిజైన్ రాష్ట్రం లోనే ఒక రోల్ మాడల్‌గా నిలువనుందన్నారు. ప్రభుత్వ సంక్షమాలను గుడ్డిగా అమలు చేస్తే ఏలాంటి ఫలి తం ఉండదని, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా వర్గాల ప్రా తిపదికన సంక్షమ పథకాలు అందజేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పరోక్షంగా విమర్శించారు. రాష్ట్రంలో బీసీ జనాభా 56శాతం ఉండగా 42శాతం రిజర్వేషన్ అమ లు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. 35సంవత్సరాల బీసీల ఆకాంక్ష అయిన బీసీ కులగణణ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మా ట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో అస్తవ్యస్త పరిపాలన సాగిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కు ప్పగా మార్చారని ద్వజమెత్తారు. ప్రతీ నెల కేసీ ఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చె ల్లించాల్సి వస్తోందన్నారు. గతంలో ఉన్న స్కీంలు ఎత్తివేయకుం డా అదనంగా కొత్త పథకాలకు చోటు కల్పిస్తున్నామని ఈ విషయం ప్రజలు గమనించాలని కోరారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ తన ప్రాణం పోయేదాకా ప్రజల సంక్ష మం కోసమే బతుకుతానని స్పష్టం చేసారు. 25ఏళ్ల త న రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు చూ సానని, చివరి నిమిషం వరకు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు గడ్డు రోజులు ఉన్న సమయంలో ఇంద్రవెల్లి సభను వి జయవంతం చేసి పార్టీకి పునర్జీవనం పోశానన్నారు. బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను కూ డా విజయవంతం చేసానన్నారు, 320బస్సులతో భార త్ జోడో యాత్రలో పాల్గొన్నానని తెలిపారు. దం డేప ల్లి మండలంలో రూ.80కోట్లతో నాలుగు లిఫ్టులు మం జూరు చేయాలని డిప్యూటి సీఎంను కోరగా ఆయ న సానుకూలంగా స్పందించారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై13/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణంలోని ఉస్మానియా మస్జిద్ కమిటీ తరఫున ఎల్లారె డ్డి ముస్లింమైనారిటీ సోదరులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి ఆదివారం వినతిపత్రం అందజేశారు ఇమామ్ మౌజ న్ క్వార్టర్స్‌తో పాటు కమిటీ హాల్ సీసీ రో డ్డుకుఅవసరమైననిధులుమంజూరుచేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కో రారు ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ సయ్యద్ ఖలీల్ ఖాద్రి కమిటీ అధ్యక్షుడు షేక్ జలాల్ ఉపాధ్యక్షుడుముహ్మాద్ ముక్రం సెక్రటరీ షేక్ షేకావత్ అలి జాయింట్ సెక్రెట రీ మహమ్మద్ అజార్ ఖాద్రి మహమ్మద్ జా విద్ కోశాధికారి సయ్యద్ గఫార్ తదితరు లు పాల్గొన్నారు

## హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్



ఓదెల/ పెద్దపల్లి జూలై 13(అక్షరం న్యూస్ )

ఓదెల మండలానికి నూతన కోర్టు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా హైకోర్టు న్యాయమూర్తి కే లక్ష్మణ్ కలిసి శాలువతో సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అనేక కేసులు పెండింగ్ ఉన్న తరుణంలో ఇలాంటి కోర్టు రావడం ఒక గొప్ప అవకాశం అని దీనికి న్యాయమూర్తులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు

## నలుగురు జూదరుల అరెస్ట్

- 4500 రూపాయలు 4 సెల్ ఫోన్ల స్వాధీనం
- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ : బొజ్జ మహేష్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/జూలై 13/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిరుద్రారం గ్రామ శివారులో అక్రమంగా జూ దం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారువారినుండి 4500రూపాయల నగదుతో పాటు 4 సెల్ ఫోన్లను స్వా ధీనం చేసుకున్నట్లు తెలిపారు నిందితులను రిమాండ్ చేసి కోర్టులో హాజరు పరుస్తా మని తెలిపారు

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జూలై 13: మండల కేంద్రంలో ఆకస్మికంగా మృతి చెందిన చీమలపాటి సుజాత (65) మృత దేహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, గాదే మహేందర్ రెడ్డి, రఘునాథపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకడారి రవి, మినుముల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం...





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

రైతులకు అన్ని వేళలా ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలోని వ్యవసాయ భూముల వద్ద పర్యటించి పల్లె ప్రజల జీవనశైలిపై పరిశీలన చేశారు.మంత్రి, మొదటగా పెసర పంట పొలాలను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.వరి నాటుతో కూడిన కూలీలను పొలాల్లోనే కలసి, వారి జీవన స్థితిగతులపై చర్చించారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు, వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మంత్రి వివరంగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇది కేవలం పంట స్థితిగతుల పరిశీలన మాత్రమే కాదు, పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వేతన హక్కు వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి ప్రత్యక్షంగా అభిప్రాయాలు సేకరించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు అందిస్తుందని అన్నారు. కేవలం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతు భరోసా మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయ అధికారిణి రాధ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు వున్నారు.





## తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా

# కోడూరు నాగేశ్వరావు ప్రమాణస్వీకారం..







- హాజరైన దారా కృష్ణారావు, మోహన్ రెడ్డి,
- కాపా మురళీకృష్ణ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 13/ తల్లాడ (అక్షరంన్యూస్ )

తల్లాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కోడూరు నాగేశ్వరావు ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం రాత్రి తల్లాడలో ప్రమాణస్వీకారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఇన్సులేషన్ చైర్మన్ మాధవరెడ్డి యామాల, దారా కృష్ణారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ నూతన అధ్యక్షులు నాగేశ్వరావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతోపాటు సెక్రటరీగా నంబూరి కనకదుర్గ ప్రసాద్, కోశాధికారిగా అనుమోలు సర్వేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన సభ్యులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లగడపాటి ప్రభాకర్, దారా శ్రీనివాసరావు, మిట్టపల్లి నరసింహారావు, బెల్లంకొండ ఆంజనేయులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాలేరు జలాశయం నుండి రెండో జోన్‌కు నీటి విడుదల...





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పాలేరు యూటీ పులను జిల్లా కలెక్టర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రివర్యులు..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

పాలేరు జలాశయం నుండి రెండో జోన్ కు నీటి విడుదలకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆదివారం రాత్రి పాలేరు యూటీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇర్రిగేషన్ అధికారులతో పనుల పురోగతి, నీటి విడుదలకు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఇర్రిగేషన్ అధికారుల సూచనల మేరకు సోమవారం ఉదయం నుండి నీటి విడుదలకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మొదటగా 1200 నుండి 1300 వందల క్యూసెక్కుల మేర నీటి విడుదల చేయనున్నట్లు, క్రమ క్రమంగా నీటి విడుదల పెంపుదల చేయనున్నట్లు మంత్రి అన్నారు. పాలేరు జలాశయం లో నీటి నిల్వ, పైనుండి ఇన్ ఫ్లో ఎంతమేర అవుతుంది వివరాలను ఇర్రిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూటీ పనులు రాత్రింబవళ్లు చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇర్రిగేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.







## వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని చూసుకోకుండా ఇబ్బందులు గురి చేస్తున్న కొడుకు పై కేసు నమోదు..

- వైరా ఎస్సై పుష్పాల రామారావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 13/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం గౌండ్లపాలెం గ్రామానికి చెందిన బొడ్డు బసవయ్య ను కొడుకు శ్రీనివాసరావు తండ్రి ని చూడకుండా మంచి చెడులు పట్టించుకోకుండా వదిలిపెట్టడంతో పాటు తరచుగా తండ్రి బసవయ్యను దూషించడం అతని కొట్టడానికి చేయడం తరచుగా చేస్తున్నాడు. బసవయ్య భార్య కొద్ది సంవత్సరాల క్రితం చనిపోయింది. ఆ తర్వాత కొడుకు శ్రీనివాసరావు పెడుతున్న ఇబ్బందులు ఇన్ని రోజులు భరించిన బొడ్డు బసవయ్య ఆదివారం వైరా పోలీస్ స్టేషన్ లో కొడుకు శ్రీనివాసరావు పై తనను పట్టించుకోవడం లేదు తిండి పెట్టడం లేదంటూ తరచుగా పుడుతున్నాడు అని ఫిర్యాదు చేశాడు. బసవయ్య ఫిర్యాదుతో సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు వైరా ఎస్సై రామారావు చేస్తున్నారు.

## రైతులకు సాగు నీరు అందించాలి

- బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)

జూలై 13: వర్షాలు కురియక పంటలు ఎండిపోతున్నాయని, తక్షణమే బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మండలంలోని రైతులకు సాగు నీరు అందించి అదుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మండలంలో అసం పూర్తిగా ఉన్న దేవాదుల కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి తగిన చర్యలు తీస కోవాలని, అలాగే బొమ్మకూరు రిజర్వాయర్ నుండి సాగు నీరు అందించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రవ లో బీజేపీ సీనియర్ నాయకులు కావటి ముత్యాలు, కల్పగూరి ప్రభాకర్, విజయభాస్కర్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, తుమ్మలపల్లి సోమేశ్వర్, అబిల్. రవికుమార్, సురేష్, రాఘవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గీత పారాయణం-సకల పాపహరణం





- గీత వాహిని బృందం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి సదానంద రెడ్డి

వికారాబాద్, జులై 13,అక్షరం ప్రతినిధి:

గీత పారాయణం చేయడం ద్వారా పాపాలు తొలగిపోతాయని, భగవద్గీత పారాయణం హిందు బంధువులు అందరూ నేర్చుకోవాలని గీత వాహిని బృందం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి సదానంద రెడ్డి అన్నారు. ఆషాడ మాసంలో జరుగుతున్న గీత పారాయణములో భాగంగా ఆదివారం వికారాబాద్ (అనంతగిరి) జిల్లా కేంద్రంలోని గౌతమి కళాశాలలో గీత వాహిని బృందం గీత పారాయణం నిర్వహించారు. గీత వాహిని బృందం వారు గీత పారాయణం చేశారు. చిన్నారులు భగవత్ గీత శ్లోకాలు పాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శ్రీ దేవి సదానంద రెడ్డి మాట్లాడుతూ, గత 7 సంవత్సరాలుగా గీత పారాయణం చేయడం జరుగుతుందని, ప్రతి ఆషాడ మాసంలో జిల్లా నలుమూలల దేవాలయాలు, వివిధ ప్రాంతాలలో పారాయణం జరుగుతుందన్నారు. హిందువులు అందరూ గీత పారాయణం నేర్చుకొని ఇంటింటా జ్ఞాన జ్యోతులు వెలిగించాలని అన్నారు. భగవంతుని చల్లని చూపు ఉన్నత వరకు గీత పారాయణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సరళ, జయ శ్రీ, లావణ్య, వర లక్ష్మీ, మాధురి, జాన్సీ రాణి, విజయ లక్ష్మీ, సరితా, నీరజ, సునీతా, లక్ష్మి, సంజీవ రాణి, అనురాధ, జోష్ణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్రెడ్డి, గౌతమి కళాశాల కరస్పాండెంట్ రాజవర్దన్ రెడ్డి, యోగ గురువు అనంతయ్య, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సింగరేణి బంగ్లాస్ ఏరియాలో ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు ముఖ్య అతిథిగా మనాలి ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్జి 1 సింగరేణి బంగ్లాస్ ఏరియాలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, స్థానిక మహిళలతో కలిసి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "పోచమ్మ తల్లి ప్రతి కుటుంబానికి రక్షణ కలిగించే దేవత. ఇటువంటి పండుగలు మన సంస్కృతి, భక్తిని, ఐక్యతను ప్రతిబింబిస్తాయి" అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, కాలనీవాసులు భారీగా పాల్గొన్నారు. మేళాలు, డప్పులతో జాతర వాతావరణం నెలకొన్నది.

# హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలసిన సీపీ





ఓదెల /పెద్దపల్లి జూలై 13(అక్షరం న్యూస్)

ఓదెలలో జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టు క్లాసు కోర్టు ఓదెల మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి ఈరోజు ఓదెల కు చేరుకున్న జస్టిస్ కె లక్ష్మణ్, హై కోర్ట్, తెలంగాణ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, పెద్దపల్లి గారిని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై13/ అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణంలోని ఉస్మానియా మస్జిద్ కమిటీ తరఫున ముస్లిం మైనారిటీ సోదరులు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకి ఆదివారం వినతిపత్రం అందజేశారు ఇమామ్ మౌజన్ క్వార్టర్స్‌తో పాటు కమిటీ హాల్ సీసీ రోడ్డుకు అవసరమైన నిధులు మంజూరుచేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ సయ్యద్ ఖలీల్ ఖాద్రి క మిటీ అధ్యక్షుడు షేక్ జలాల్ ఉపాధ్యక్షుడుముహ్మద్ ముక్రం సెక్రటరీ షేక్ షేకావత్ అలి జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ అ జార్ ఖాద్రి మహమ్మద్ జావిద్ కోశాధికారి సయ్యద్ గఫార్ తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ



**ఓదెల/ పెద్దపల్లి జూలై 13 (అక్షరం న్యూస్)**
సీనియర్ జర్నలిస్ట్ శ్రీరాముల కొమురయ్య చానకొండ గ్రామం వాస్తవ్యుల మాతృమూర్తి అయినా శ్రీరాముల మొండెమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ తాజా జెడ్పిటిసి గంట రాములు యాదవ్ సీనియర్ జర్నలిస్ట్ అయిన శ్రీరాముల కొమురయ్యను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచారు ఈ సందర్భంగా మృతురాలు మొండెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

## కరీంనగర్ మహిళా పోలీస్ సీఐ పై కేసు నమోదు

**చొప్పదండి/ కరీంనగర్,జులై 13 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ పై కేసు నమోదు చేయటం జరిగిందని చొప్పదండి ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారంచొప్పదండి కి చెందిన కడారి శ్రవణ్ కుమార్ కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఆఫీస్ లో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తుంటాడు.కరీంనగర్ కి చెందిన అతని భార్య కడారి నీలిమ కరీంనగర్ డిపో నందు కండక్టర్ గా పని చేస్తుంది.గత మే నెలలో శ్రవణ్ భార్య కరీంనగర్ మహిళా స్టేషన్లో అతని భర్త శ్రవణ్, అత్త మామలు, అక్క వనజ లపై గృహహింస, వరకట్న వేధింపుల కేస్ నమోదు చేసింది.ఇట్టి కేసు విచారణలో భాగంగా శ్రావణ్ ను పోలీస్ స్టేషన్ కి పిలవగా మనస్తాపానికి గురైన శ్రావణ్ ఈ నెల ఏడవ తేదీన చొప్పదండి లో పురుగుల మందు తాగినాడు. కరీంనగర్ సన్ రైజ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం రోజు మృతి చెందాడు.మృతుడి తండ్రి కడారి నర్సింగము పిర్యాదు మేరకు మృతుని భార్య నీలిమ, ఆమె తల్లి, ఆమె తరపున స్టేషన్ కి వచ్చిన మధ్యవర్తులతో పాటు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## సిఎస్ఐ చర్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 13/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణంలోని సి ఎస్ ఐ చర్చ్ లో క్రైస్తవ సోదర సోదరీమ ణులతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ పాల్గొన్నారు ప్రార్థన అనంతరంచర్చ్ ఆవరణలో ఒకమొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకుమానవ విలువల ఆవశ్యకతకు తెలియజేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూప్రతి మతం శాంతిని ప్రేమను సహ నాన్ని బోధిస్తుందనీ ఇలాంటి పవిత్ర ప్రార్థ నలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలి గించిందని అన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాట డం ద్వారా మన భవిష్యత్ తరాల కోసం ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సృష్టిం చగలమనిఅన్నారుఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు సుజిత్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల పండుగ కు హాజరై.. బోనం ఎత్తిన తల్లి కి సమర్పించిన..

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ ద్వారక నగర నందు శ్రీకృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల పండుగ పెద్ద ఎత్తున నిర్వహించిన ద్వారక నగర మహిళలు పెద్దలు ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిష్టగా నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి ఆశీర్వచనం తీసుకొని బోనం ఎత్తిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...బోనాలు అనేది తెలంగాణ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. గ్రామదేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలకు కృతజ్ఞతలు తెలిపే పండుగ. పాల పోచమ్మ బోనాలు అటే గ్రామదేవత పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సమర్పించే బోనాల పండుగ. ఇది తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదు, సికింద్రాబాద్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో జరుపుకుంటారు. ఆషాడ మాసంలో
ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు ప్రత్యేకంగా వండిన నైవేద్యాన్ని (బోనం) నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పిస్తారు. అని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రతిభ రెడ్డి, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్ పెద్దప్రోలు





లక్ష్మయ్య, ఐవీ నాగేశ్వరరావు, కొప్పురావూరి శబరినాథ్, మూడుముంతల గంగరాజు, వాడపల్లి రామారావు, వీరంశెట్టి సీతారాములు, తోటకూర గోపి కంభంపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలుఅమలు చేయాలి

### –ఐద్వా జిల్లా ప్రధానలికార్యదర్శి కోనేటి నాగమణి

**చొప్పదండీ /కరీంనగర్,జులై 13 (అక్షరం న్యూస్)**
ఐద్వా చొప్పదండి మండల కమిటీ సమావేశం జరిగింది చొప్పదండి మండలం ఐద్వా అధ్యక్షురాలు గుడ్ల వసంత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు కానీ ఇప్పటివరకు అమలు చేసింది లేదు,ప్రతి మహిళ 2500 రూపాయలు ఇస్తామన్నారు,,కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు,500 కే గ్యాస్ సిలిండర్ అన్నారు..అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు జాగా ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించిన ఇల్లు అన్ని శిధిలావస్థలో కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి కానీ పేద కుటుంబాలకు ఇయ్యడానికి మాత్రం ధైర్యం చాలడం లేదు అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మందు బాబులకు అడ్డాగా జూదగాలకు గంజాయి వాళ్లకు కార్యకలాపాలకు అండగా మారింది ఒకపక్క పేద ప్రజలు ఇండ్లు లేక కిరాయిలు కట్టుకోలేక కుటుంబ అవసరాలు తీరక రకరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు



రోజురోజుకు పెరుగుతున్నాయి . వెంటనే నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలి అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేదంటే రాబోయే కాలంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలందరినీ కూడా కొట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆక్రమించి పేదవారిని ఉంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు పాంత్రాల దేవేంద్ర, ఐద్వా మండల కార్యదర్శి ముద్ర కోల లక్ష్మి, పసునూరి లక్ష్మి ,ఎస్.కె షబానా,రమా, రజిత తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా



**చొప్పదండి/ కరీంనగర్, జులై 13 (అక్షరం న్యూస్)**
సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోనేరుపల్లెలో గ్రామ ఇంచార్జి ముద్దం తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసు వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండలాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం సాంబయ్యపల్లె గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో చేపడుతున్న 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లకు ఎఫ్జీడి తప్పనిసరి కాదు: కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల

## రాబోయే తెలంగాణ పవర్ స్టేషన్ మూడు యూనిట్లకు ఎఫ్ జి డి భారం లేనట్టే






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు తప్పనిసరిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం 2015లో నిర్ణయించిన ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ ( ఎఫ్ జి డి) ప్లాంట్ల అమలును తాజాగా వెనక్కి తీసుకుంది. దీనికి సంబంధించి శుక్రవారం కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో దాదాపు అన్ని యూనిట్లకు ఎఫ్జిడి ప్లాంట్లను నిర్మించారు. కొత్తగా నిర్మించిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లోని ఎనిమిది వందల మెగావాట్ల యూనిట్ల కూడా ఎఫ్ జి డి ప్లాంట్ల నిర్మాణం జరుగుతోంది. థర్మల్ యూనిట్ లో ఉన్న ప్రాంతాల్లో జనాభా విషతుల్యమైన కార్బన్ ఉద్గారాల గాలిని పిలుస్తూ అనారోగ్య పాలవుతున్నారని గమనించి ఈ ఎఫ్ జి డి ప్లాంట్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం, 2015లో నిర్దేశించినట్లుగా బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ స్టేషన్లకు ఎఫ్ జీ.డి వ్యవస్థల ఏర్పాటు ఇకపై తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. వాతావరణంలో సల్ఫర్ డై ఆక్సైడ్ (%బూ2%) ఉద్గారాలను నియంత్రించేందుకు తీసుకున్న ఈ నిర్ణయాన్ని గత దశాబ్దంలో అనేక విద్యుత్ ప్లాంట్లు అనుసరించలేకపోయాయి. అధిక పెట్టుబడి, సాంకేతిక పరిమితులు, మరియు నిర్వహణ వ్యయాలను దృష్టిలో పెట్టుకుని, ఆయా సంస్థల విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో 2015లో విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు దశలవారీగా ఫ్లో గ్యాస్ డి సల్ఫరైజేషన్ సిస్టం వ్యవస్థలను అమలు చేయాల్సి ఉండేది. అయితే, 2022 నాటికే లక్ష్యం చేరుకోవాల్సినప్పటికీ, ఇప్పటివరకు చాలా ప్లాంట్లు పూర్తి చేయలేదు. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా నూతన ప్రయోజనాల దృష్టితో పునరాలోచన చేసి ఈ మార్పును చేసింది. పర్యావరణ నిపుణులు అయితే ఈ నిర్ణయాన్ని కొంతమంది తీవ్రంగా విమర్శిస్తున్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ఇది పెద్ద అడుగు వెనక్కు వేయడమేనని వారు అభిప్రాయపడుతున్నారు. కాగా, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు మాత్రం ఈ నిర్ణయం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, వినియోగదారులకు లబ్ధి కలుగుతుందని పేర్కొంటున్నాయి.

ఇకపై కేంద్రం ప్రాంతాల ఆధారంగా లేదా కాలుష్య స్థాయిని బట్టి తగిన నియంత్రణ చర్యలు తీసుకుంటామని, శాశ్వతంగా ఎఫ్జీడి అమలు నుండి తప్పించలేదని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి నేపథ్యంలో మరల పునఃసమీక్షించేందుకు అవకాశం ఉండొచ్చని అంచనా. కాగా తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో త్వరలో నిర్మించనున్న ఎనిమిది వందల మెగావాట్ల మూడు యూనిట్లకు ఇక ఎఫ్జిడి యూనిట్లు నిర్మించే అవకాశం లేదు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 13/(అక్షరం న్యూస్ ):-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన వాంకుడోత్ సాలమ్మ ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న టీపీసీసీ ఓ బి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వీరన్న యాదవ్ అందుబాటులో లేకపోయినా సాలమ్మ కుటుంబానికి ఆదివారం నాడు కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,మండల ఓ బీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్,మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్,బ్లాక్ కాంగ్రెస్ కార్య వర్గ సభ్యులు బైరు వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి, ఎన్ను ఎల్లయ్య, గుండు లక్ష్మీనారాయణ,మేకల లచ్చమ్మ,బోళ్ల కట్టయ్య, పెండ్యాల లక్ష్మణ్,కొల్లూరి కుమారస్వామి,జీలకర్ర బాబు, అజ్మీరదీప్లా,బానోత్ కిషన్, బాదావత్ ఈర్య, వాగ్య నాయక్,జాటోత్ వెంకన్న, బూబామ్మా తదితరులు పాల్గొన్నారు.

## 14వ తేదీన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండలం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



**ంముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్**

మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 13/(అక్షరం న్యూస్ ):- కేసముద్రం స్టేషన్ లో గల బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో సోమవారం నాడు మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం కలదు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ విచ్చేయుచున్నారు. కావున మండల, మున్సిపాలిటీ పరిధి గ్రామ,మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ,జడ్పిటిసి,వైస్ ఎంపీపీ, మార్కెట్ చైర్మన్ లు ఎంపీటీసీలు,సర్పంచులు,ఉప సర్పంచులు,డైరెక్టర్లు కో ఆప్షన్ నెంబర్లు,వార్డు సభ్యులు పార్టీ మండల కమిటీ సభ్యులు, టౌన్, గ్రామ పార్టీ అధ్యక్షకార్యదర్శులు,మండల,గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ప్రజా ప్రతినిధులు,నాయకులు సమయపాలన పాటించాలని విజ్ఞప్తి చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు

## లేబర్ కార్డుల జారీ పథకాల అమలులో జాప్యం

### కార్మికులకు దక్కని సంక్షేమ ఫలాలు

### పెద్దపల్లి ఏఎల్ఓ పై ఆరోపణలు బదిలీకి డిమాండ్ -దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం

**పెద్దపల్లి టౌన్ జూలై 13 అక్షరం న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అందించే పథకాలు పెద్దపల్లి లో అర్హులకు చేరడం లేదని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం మాట్లాడుతూ 2019 నుండి ప్రమాద మరణ ప్రయోజనం 6 లక్షల 30 వేలు,సాధారణ మరణ ప్రయోజనం 1లక్ష 30 వేలు,పెళ్లి కానుక 30వేలు,ప్రసూతి ప్రయోజనం 30వేల వంటి ప్రయోజనాలు అందుబాటులో ఉన్నప్పటికీ,పెద్దపల్లి సహాయ కార్మిక అధికారి హేమలత తీరు వల్ల కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు. గతంలో హైదరాబాద్ బోర్డు ఆన్లైన్ ప్రక్రియను నిలిపివేయడంతో అనేకమంది కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు పెండింగ్‌లో పడ్డాయి. ఆ తర్వాత మంథని,గోదావరిఖని సహాయ కార్మిక అధికారులు తిరిగి ఆన్లైన్ ప్రక్రియను ప్రారంభించి పెండింగ్ వివరాలను హైదరాబాద్ బోర్డుకు పంపారని అయితే పెద్దపల్లి సహాయ కార్మిక అధికారి హేమలత మాత్రం పెద్దపల్లి కార్మికులకు సంబంధించిన వివరాలను పంపడంలో నిర్లక్ష్యం వహించారని కైలాసం మండిపడ్డారు దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వని పరిస్థితి పెద్దపల్లిలో నెలకొందని కైలాసం తీవ్ర వ్యాఖ్యలు చేశారు లేబర్ కార్డులు జారీ చేయడంలో ఇతర సంక్షేమ పథకాలను అందించడంలో పెద్దపల్లి ఏఎల్ఓ హేమలత కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు ప్రశ్నించే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారని దీంతో కార్మికులు కార్యాలయానికి వెళ్లడానికి భయపడుతున్నారని ఆయన వెల్లడించారు భవన నిర్మాణ కార్మికులకు న్యాయం జరగాలంటే పెద్దపల్లి ఏఎల్ఓ హేమలతను తక్షణమే వేరే జిల్లాకు బదిలీ చేయాలని బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరకపోతే అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్షకు దిగడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో కండే కరుణాకర్ రాజారామ్ లు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఉన్నది దేనికి అధికారులు, నాయకులు ఏందుకు?

### -బ్రహ్మంగారి తండా పాఠశాలను పట్టించుకోండి అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 13/(అక్షరం న్యూస్)**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల బ్రహ్మంగారి తండా ఎంపిపిఎస్ పాఠశాలలో పిల్లలు రేకుల షెడ్డు కింద కూర్చొని చదువుకుంటున్నారు ప్రభుత్వాలున్నది దేనికి ?అధికారులున్నది ఎందుకు? పిల్లలు రేకుల షెడ్డు కింద కూర్చుని చదువుకుంటుంటే చోద్యం చూస్తున్న అధికారులు ఆ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో చదువుపించుకునే స్తోమత లేకనే గత్యంతరం లేక రేకుల షెడ్డు కింద అయిన పాఠశాలకు వచ్చి చదువుకుంటున్నారు ప్రభుత్వానికి గాని అధికారులు కానీ ఇంత కూడా కనికరం కనిపిస్తే లేదు ఆ తండాలో ఉన్న ప్రజలు ప్రభుత్వాన్ని మేము ఏరి కోరి తెచ్చుకున్నాం కానీ మా పిల్లలకు చదువుకోడానికి ఒక సొంత గూడు కూడా లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో బ్రహ్మంగారి తండా పాఠశాల మన ఊరి -మనబడి స్కీం లో ఆగిపోయింది కానీ ఈ ప్రభుత్వం ఎంతోకొంత మా తండా పాఠశాలకు సహాయం చేస్తుందని ఎదురు చూస్తున్నా గాని ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. స్థానికంగా ఉన్న నాయకులు కూడా ఈ తండా పాఠశాలను పట్టించుకోకుండా ఎవరి రాజకీయం వారే చూసుకుంటున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో చదువుపించుకునే స్తోమత లేకనే మా తండా పాఠశాలలో చదివించుకుంటున్నాం. ప్రభుత్వం గానీ స్థానికంగా ఉన్న నాయకులు గాని పాఠశాల గూడుకు సంబంధించిన పట్టింపు ఉంటే కట్టివచ్చని అక్కడున్న తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. ఇది ఇలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ తండా నుంచి ఓట్లు వేయడానికి కూడా ఆలోచిస్తున్నామని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇప్పుడున్న కాలం వర్షాకాలం గట్టిగా వర్షం పడితే పిల్లలు కూర్చోలేని పరిస్థితి గత సంవత్సరం నుంచి ఎన్నో పత్రికల్లో వచ్చిన కానీ స్థానికంగా ఉన్న నాయకులు ఒక్కసారి కూడా పాఠశాలను చూసిన దాఖలు లేవు అని సందర్భంగా తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. ఈ పాఠశాల స్లాబ్ వరకు వచ్చి ఆగిపోయిన విషయం గత సంవత్సరం అన్ని పత్రికల్లో వచ్చిన స్పందన లేదు ప్రభుత్వం ఉన్నది ఎందుకు? నాయకులు ఉన్న దేనికి? అని తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



# ఫ్యాషన్ పేరుతో అసభ్య దుస్తులు

## సంప్రదాయ దుస్తులను ప్రోత్సహించాలి

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, జూలై 13**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఫ్యాషన్ అనేది వ్యక్తిత్వ వ్యక్తీకరణకు ఒక ముఖ్యమైన అవసరంగా మారింది. అయితే, ఫ్యాషన్ పేరుతో కొన్నిదుస్తులు సమాజంలో సభ్యత, సంస్కారాలను కలుషితం చేస్తూ సమాజంలోని సాంస్కృతిక, నైతిక విలువలకు విరుద్ధంగా ఉంటూ సాంప్రదాయ విలువలను, సంస్కృతిని దెబ్బతీస్తున్నాయి. ఈ ఫ్యాషన్ దుస్తులు ఇప్పుడొక సామాజిక సమస్యగా మారాయి . ఇవి సమాజంలో అసభ్యతను పెంచడమే కాకుండా, స్త్రీలపై అనుచిత దృష్టిని ఆకర్షిస్తూ, లైంగిక వేధింపులకు కూడా దారితీస్తున్నాయి. ఇలాంటి దుస్తులు కుటుంబ వ్యవస్థలోనూ, సామాజిక సంబంధాలలోనూ ఒక రకమైన వైరుద్యాలను సృష్టిస్తాయి. ముఖ్యంగా, యువతలో ఆదర్శాలు, విలువలు తగ్గిపోయి, ఫ్యాషన్ పేరుపై ఇలాంటి వేశాధారణకు బానిసలుగా మారే ప్రమాదం ఉంది. తద్వారా సమాజంలో స్త్రీ-పురుష భావనల పై ప్రభావం చూపే ఆస్కారం కూడ ఉంది. యువతలో సంస్కారం, నీతి వంటి లక్షణాలు తగ్గిపోతూ, బాహ్య ఆకర్షణకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే స్తితి కు దిగజారవచ్చు. అతిగా బహిర్గతం చేసే దుస్తులు, సంస్కృతికి భిన్నంగా రూపొందించిన దుస్తులు, యువతలో, ముఖ్యంగా స్త్రీలలో, ఒక ట్రెండ్‌గా మారాయి. వీటిని సినిమాలు, సోషల్ మీడియా, ఫ్యాషన్ షోల ద్వారా మరింత ప్రచారం చేయడం తో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం. గ్లోబలైజేషన్, పాశ్చాత్య ఫ్యాషన్ విధానం,భారతీయ యువతను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేధు. వీటి తో పాటు సినిమాలు, టెలివిజన్ షోలు, ఫ్యాషన్ బ్రాండ్‌లు ఈ దుస్తులను ఆకర్షణీయంగా చూపిస్తూ యువతను ప్రభావితం చేస్తున్నారు. దీని ద్వారా ఆధునికత పేరుతో వ్యక్తిగత స్వేచ్ఛను అడ్డుగా పెట్టుకుని సమాజంలో ఈ దుస్తుల వినియోగం వెఘంగా పెరిగిపోతుంది. దీనికి అడ్డు, అదుపు లేకుండా పోతుంది. ఇలాంటి దుస్తుల వేషధారణ గురించి పలు సార్లు ప్రముఖ నాయకులు సమాజ సేవకులు కూడ కట్టడి చేయాల్సిన అవసరముందని తమ వాణి వింపించిన సంధార్భాలు ఉన్నాయి. శరీరాన్ని ఎంత ఎక్కువగా బహిర్గత పరచగలిగితే అంత ఎక్కువగా ఫ్యాషన్ పరంగా అభివృద్ధి చెందినట్లనే భావన నుంచి యువత బయటికి రావలి. ఈ సమస్యను అధిగమించడానికి స్వచ్ఛంద సేవ సంస్థలు, సబ్యత సంస్కారాల గురించి చింతన చేసే పెద్ద మనుషులు అడుగులు ముందుకు వేయాలి. ఫ్యాషన్ డిజైనర్లు, మీడియా సంస్థలు సమాజానికి సముచితమైన, సంస్కృతిని గౌరవించే దుస్తులను ప్రోత్సహించేలా ఒత్తిడి తీసుకు రావాలి. యువతలో సాంస్కృతిక, నైతిక విలువలపై అవగాహన కల్పించాలి. సోషల్ మీడియాలో సభ్యతను, సాంప్రదాయాన్ని ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రచారం చేయాలి. స్త్రీల గౌరవం, భద్రతను దృష్టిలో ఉంచుకుని దుస్తుల ఎంపికలో సమతుల్యతను పాటించాలని యువతకు అవగాహన కల్పించాలి. ఫ్యాషన్ అనేది సౌందర్యాన్ని వ్యక్తీకరించే విధానం కావచ్చు, కానీ అది సమాజంలోని సభ్యత, సంస్కారాలకు విరుద్ధంగా ఉండకూడదు. అసభ్య దుస్తులు సమాజంలో కలుషిత వాతావరణాన్ని సృష్టిస్తాయి. అందుకే సమాజంలోని ప్రతి వ్యక్తి, సంస్థ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఫ్యాషన్ దుస్తుల ద్వారా సమాజంలో సాంస్కృతిక విలువలు పెరగాలే కానీ తరగకూడదు. మన సబ్యత సంస్కారాలను కాపాడుకోవడమే లక్ష్యంగా అడుగులు వేయాలి.

## ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ సేవా సమితి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో గోరింటాకు వేడుకలు వైభవంగా జరగాయి. సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సాంప్రదాయ వేషధారణలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. మహిళలు ఒకరికి ఒకరు గోరింటాకు దంచి పెట్టుకుంటూ, ఆషాఢ మాసానికి ప్రత్యేకమైన ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పల్లకీ పాటలు పాడుతూ, తాంబూలాలు ఇచ్చి తీసుకుంటూ, ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. పాత తరాల నుండి వస్తున్న ఈ వేడుకలను కొనసాగిస్తూ, కొత్త తరం మహిళలకు కూడా ఈ సంప్రదాయాల ప్రాధాన్యతను తెలియజేసేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గాదేవి పూజలు చేసి గోరింటాకు దంచడం ప్రారంభించారు. గోరింటాకు వేడుకలు ఆరోగ్యం, సౌభాగ్యం, ఐక్యతకు చిహ్నంగా భావిస్తారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభంలో జరిగే ఈ వేడుకలు మహిళల మధ్య బంధాన్ని బలపరిచే ఉత్సవాలుగా గుర్తించబడతాయి. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేసి, భాగస్వాములందరికీ అభినందనలు తెలిపారు. ఈ తరహా ఉత్సవాలు ప్రాచీన సంస్కృతిని పునరుజ్జీవింపజేసే అద్భుతమైన సందర్భాలని సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలి వాడ చంద్రకళ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా కంది సుజాత కే రమ వనజ జమున ఇందాక సునీత శ్యామల కే భాగ్యలక్ష్మి జ్యోతి శాంతి సిహెచ్ భాగ్యలక్ష్మి ఈ వనిత మమత వీణ గౌసియా భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేరుస్తుంది



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 13/(అక్షరం న్యూస్ ):**
-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులతో కలిసి కేసముద్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు.. లబ్ధిదారులకు విడతల వారీగా రూ. 5 లక్షల సాయం అందనుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,తేరాల శ్రీనివాస్,పిసిసి మెంబర్ దశ్రు నాయక్,మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలేపాక నాగరాజు,తరాల సుధాకర్, బాధ్య,జల్లంపల్లి శ్రీనివాస్,బాలు,ఎండీ తాజోద్దీన్,మాజీ ఉపసర్పంచ్ రఫీ,రాపోలు శ్రీనివాస్,రాజేష్, ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి.. నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు




హైదరాబాద్‌లో పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు. %ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు. నిలోఫర్ కేఫ్‌లో ఛాయ్ తాగుతున్న వారిని బలవంతంగా బయటకు పంపించేశారు. అనంతరం కేఫ్‌ను మూసివేశారు. దీన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను కూడా అక్కడి నుంచి పంపిచేశారు. అలాగే కేఫ్ సమీపంలో కనిపించిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

## జనగణనకు గెజిట్ విడుదల చేసిన కేంద్రం



ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ (%+ఖఓవ్వ చీశేఱటఱఝ్ఱశీఅ%) సోమవారం విడుదలైంది. కేంద్ర హెూం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హెూంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది. 16 ఏండ్ల తర్వా..దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత. దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు.

# హెచ్‌డీఎఫ్‌సీ నుంచి ఐదు కొత్త బిజినెస్ క్రెడిట్ కార్డులు




వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారి కోసం ప్రత్యేకంగా బిజినెస్ క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి.వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే వాటిలాగే వీటిని వ్యాపార ఖర్చుల కోసం వాడుకోవచ్చు. ఇటీవల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బిజ్‌ఫస్ట్, బిజ్‌గ్రో, బిజ్‌పవర్, బిజ్‌బ్లాక్ పేరిట నాలుగు బిజినెస్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చింది. వాటి వివరాలేంటో చూద్దాం..బిజ్‌ఫస్ట్..బిజ్‌ఫస్ట్ కార్డు పొందేందుకు వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. 55 రోజుల వరకు వడ్డీరహిత క్రెడిట్ లభిస్తుంది. ఈఎంఐ చెల్లింపులపై మూడు శాతం క్యాష్ పాయింట్లు ఉంటాయి. యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రానిక్స్, పేజాప్ లావాదేవీలపై రెండు శాతం, ఇతర వ్యయాలపై ఒక శాతం క్యాష్ పాయింట్లు పొందొచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.50 వేలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారెంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.బిజ్‌గ్రో..బిజ్‌గ్రో కార్డుపై కూడా 55 రోజుల వడ్డీరహిత క్రెడిట్ గడువు ఉంటుంది. బిజినెస్ అవసరాల కోసం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై రెండు క్యాష్ పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వాణిజ్య సంబంధిత ప్రయాణాల కోసం చేసే ఖర్చులపై 10 పాయింట్లు లభిస్తాయి. వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.1 లక్ష ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. రూ.400 నుంచి రూ.5,000 ఇంధన బిల్లుపై ఒక శాతం ఫ్యుయల్ సర్‌ఛార్జ్ రద్దు ప్రయోజనం ఉంటుంది. అలా గరిష్ఠంగా ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.250 వరకు రాయితీ పొందొచ్చు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారెంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.బిజ్‌పవర్..బిజ్‌పవర్ కార్డు కోసం వార్షిక ఐటీఆర్ విలువ రూ.12 లక్షలకు పైగా ఉండాలి. ఈ కార్డుతో వ్యాపార అవసరాల నిమిత్తం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వ్యాపార ప్రయాణాలకు ఇది వర్తిస్తుంది. దేశీయ విమానాశ్రయాల్లో లాంజ్ యాక్సెస్ ఉచితం. మిగతా కార్డుల్లోలాగే దీని బిల్లింగ్ సైకిల్ కూడా 55 రోజులు. అంటే ఈ వ్యవధిలో బకాయిలు చెల్లించేస్తే ఎలాంటి వడ్డీ ఉండదు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.2,500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో కనీసం రూ.4 లక్షలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజు ఉండదు. దేశీయంగా 16 ఎయిర్‌పోర్టు లాంజ్ యాక్సెస్‌లు ఉచితం. ఒక త్రైమాసికంలో రూ.75,000 ఖర్చు చేస్తే మరో రెండు అదనపు యాక్సెస్‌లు లభిస్తాయి. ప్రియారిటీ పాస్‌ను ఉపయోగించి అంతర్జాతీయ విమానాశ్రయాల్లోనూ లాంజ్ యాక్సెస్ పొందొచ్చు.

బిజ్‌బ్లాక్..దీంట్లోనూ ప్రతి రూ.150 వ్యాపార ఖర్చులపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ఎయిర్‌పోర్టుల్లో అపరిమిత లాంజ్ యాక్సెస్ ఉంటుంది. ట్యాలీ, ఆఫీస్ 365, ఏడబ్ల్యూఎస్, గూగుల్, క్రెడ్‌ఫ్లో, అజూర్ సహా ఇతరత్రా బిజినెస్ ప్రొడక్టివిటీ టూల్స్‌పై చేసే వ్యయాలకూ రివార్డు పాయింట్లు పొందొచ్చు. ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేస్తే రివార్డు పాయింట్లను క్లెయిం చేసుకోవచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.10 వేలు. పన్నులు అదనం. కార్డు పొందిన 90 రోజుల్లోగా రూ.1.5 లక్షలు ఖర్చు చేస్తే తొలి ఏడాది రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. వార్షిక ఐటీఆర్ విలువ రూ.21లక్షలకు పైన ఉండాలి.ఐటీఆర్, జీఎస్‌టీ రిటర్నులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, మర్చంట్ పేమెంట్ రిపోర్టులను ఉపయోగించి ఈ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 21-65 ఏళ్ల వయసున్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న భారత పౌరులు వీటికి అర్హులు.

# బిజినెస్

## రూ.664 కోట్ల సమీకరణ లక్ష్యంతో 2 ఐపీఓలు ప్రారంభం




పీవీసీ స్టెబిలైజర్ల తయారీ సంస్థ ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపీఓ మంగళవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 29 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు.ధరల శ్రేణిని రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.235.32 కోట్లు సమీకరించనుంది. మదుపర్లు కనీసం రూ.14,877తో 87 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. రిటైల్ మదుపర్లకు 35 శాతం, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 50 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు 15 శాతం షేర్లను కేటాయించారు. ఈ ఐపీఓలో మొత్తం 1.38 కోట్ల కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి వాటాలు అందుబాటులో లేవు. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టవుతాయి.ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 2016లో స్థాపించారు. పీవీసీ స్టెబిలైజర్లు, సీపీవీసీ అడిటివ్‌లు, ల్యూబ్రికెంట్లను తయారు చేస్తుంది. పీవీసీ పైపులు, ప్రొఫైళ్లు, ఫిట్టింగులుబీ ఎలక్ట్రికల్ వైర్లు, కేబుళ్లుబీ ఎస్‌పీసీ ఫ్లోర్ టైళ్లు, రిజిడ్ పీవీసీ ఫోమ్ బోర్డులు, ప్యాకేజింగ్ మెటీరియళ్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తారు. మహారాష్ట్రలోని పాల్‌ఘర్‌లో కంపెనీ తయారీ కేంద్రం ఉంది. జులై 2023 నాటికి ఈ సంస్థకు 12 పంపిణీ కేంద్రాలున్నాయి.ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీఓ సైతం ఈరోజే ప్రారంభమైంది. గురువారం వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135-142గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.429 కోట్లు సమీకరించనుంది. మదుపర్లు కనీసం రూ.14,200తో 100 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపీఓలో మొత్తం రూ.329 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీ చేస్తున్నారు. మరో రూ.100 కోట్లు విలువ చేసే 70.42 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు. ఈ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టవుతాయి.ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్‌ను 1994లో స్థాపించారు. పవర్ సిస్టమ్స్, విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ సంబంధిత వసతులను కల్పిస్తోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ భారత్ సహా ఆగ్నేయాసియాలో 61,000 డీసీ, ఏసీ ఛార్జర్లను ఏర్పాటు చేసింది. 2023 సెప్టెంబర్ నాటికి 15 ప్రముఖ వాహన తయారీ సంస్థలు దీనికి కస్టమర్లుగా ఉన్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వ్యాయామం చేస్తే.. ఇలా తినాలి!



ఆరోగ్యంగా ఉండాలన్నా, దృఢంగా మారాలన్నా... కేవలం కసరత్తులు చేస్తేనే సరిపోదు. వ్యాయామంతో పాటు కచ్చితమైన ఆహార నియమాలూ పాటించాలి. అవేంటంటే..వ్యాయామాలు చేసేవారు ఏదో ఒక తేలికపాటి భోజనంతో సరిపెట్టుకోకూడదు.ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లూ ఉండేలా చూసుకోవాలి. అది కూడా ఒకేరకం పదార్థాల నుంచి కాకుండా వేర్వేరు రకాల ఆహారాల నుంచి అవి అందేట్టు చూసుకోవాలి. ఇందుకోసం అప్పటికప్పుడు ఆలోచించుకోకుండా, వారానికి సరిపడా డైట్‌ప్లాన్‌ని ఒక్కసారే వేసుకుంటే మంచిది. ఈ విషయంలో మీకు గైడ్ చేసేందుకు బోలెడు యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.లేదా నిపుణులని సంప్రదిస్తే మరీ మంచిది.వ్యాయామం అయినా, ఆహారమైనా.... ఎంత అవసరమో అంతే తీసుకోవాలి. ఎలాగూ కసరత్తులు చేస్తున్నాం కదా అని అతిగా తినేయడం సరికాదు. సన్నబడాలన్న తపనతో అసలు తినకుండా కూడా వర్కవుట్లు చేయకూడదు.వర్కవుట్స్ చేయడానికి ముందు తినే స్నాక్స్‌లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండేట్టు చేసుకోవాలి. అప్పుడే తగినంత ఉత్సాహంతో వ్యాయామం చేయగలుగుతాం.కార్డియో ట్రైనింగ్‌కు వెళ్లేవారు పొట్టను ఎంత వీలైతే అంత ఖాళీగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఒక కప్పు గ్రీన్ టీ, ఏదైనా పండు తీసుకుంటే సరిపోతుంది. వర్కవుట్స్ తర్వాత తృణధాన్యాలతో చేసిన ఉప్మా, దోసె, కొవ్వు తక్కువగా ఉండే పాలు, పండ్ల రసాలు, పెరుగు వంటివి తింటే... కండరాలకు సాంత్వన లభిస్తుంది. భోజనం తర్వాత వ్యాయామం చేయాలనుకుంటే కచ్చితంగా మూడు నుంచి నాలుగు గంటల విరామం

## ఆ కాన్పుని... ముందుగా పసిగట్టొచ్చా?

మామూలుకన్నా గర్భిణుల్లో గుండెకొట్టుకునే వేగంలో మార్పు వస్తుందని మనకి తెలుసు! 'ఆ మార్పుల్ని సరిగ్గా అంచనావేసి నెలలు నిండకుండానే జరిగే కాన్పుల్ని అడ్డుకోవచ్చా?కనీసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చా?' అన్న దిశగా పరిశోధిస్తున్నారు శాస్త్రవేత్తలు. గుండె వేగాన్ని(హార్ట్ రేట్ వేరియబుల్స్- హెచ్‌ఆర్‌వీ) కొలిచే వాచ్‌లాంటి పరికరాల వాడకం ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో ఇది సులభం కూడానని చెబుతున్నారు అమెరికాలోని వెస్ట్ వర్జీనియా వర్సిటీ పరిశోధకులు. ప్రపంచంలోని 15 దేశాల్లో వీటిని వాడుతున్న సుమారు 250 మంది గర్భిణుల 'హెచ్‌ఆర్‌వీ'ని వీళ్ళు విశ్లేషించారు. నెలలు పూర్తిగా నిండాక ప్రసవించిన వారిలో- గర్భం ధరించాక గుండెకొట్టుకునే వేగం సాధారణంకన్నా తగ్గి, ఏడో నెల(35వ వారం నుంచి) పెరగడాన్ని చూశారట.అదే- నెలలు నిండక ముందే కాన్పయినవారిలో ఏడునెలలప్పుడు పెరగాల్సిన గుండెవేగం ముందుగానే ఎక్కువకావడం, మళ్ళీ ఉన్నపళంగా తగ్గడం... ఇలా విపరీతమైన హెచ్చుతగ్గుల్ని గమనించారట. కాబట్టి, ఈ అసాధారణ మార్పు ముందస్తు కాన్పుకి సూచికవుతుందన్న నిర్ణయానికి వచ్చారు. దీన్ని గుర్తించగానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు!



## 'సీరం'...సొగసరి కోసం!



ముఖమంతా నల్లగా మారిపోయింది ఏం చేయాలి...ఈ మొటిమలు పోవాలంటే అసలేది వాడాలి... చర్మం నిగనిగలాడుతూ కనిపించాలంటే ఏ క్రీమ్ కొనాలి... అమ్మాయిల మనసుల్లో మెదులుతున్న ఇలాంటి ప్రశ్నలన్నింటికీ ఈమధ్య బాగా వినిపిస్తున్న సమాధానం 'సీరం వాడితే సరి' అన్నమాట...

అసలేంటీ సీరం... ఏమా సంగతులు...'అందమైన ప్రేమరాణి లేత బుగ్గపై చిన్న మొటిమ కూడా ముత్యమేలే' అంటూ అమ్మాయి అందాన్ని ఎంతగా పొగిడినా... ముఖంపైన చిన్న మచ్చ కూడా ఉండకూడదనే కోరుకుంటుంది ఏ అమ్మాయైనా. ఏ వయసులోనైనా మేలిమి ఛాయతో మెరిసిపోవాలనుకుంటూ అందాన్ని పెంచుకోవడానికి ఎన్నెన్నో సౌందర్యోత్పత్తులూ వాడేస్తుంది. అందుకోసమే మార్కెట్లోనూ బోలెడన్ని క్రీములూ, లోషన్లూ వస్తుంటాయి. ఈమధ్య వాటన్నింటినీ పక్కనపెడుతూ రకరకాల సీరమ్స్ వచ్చాయి. అందానికి సంబంధించిన చర్మ సమస్యలేవైనా కానీ సీరమ్ మంచి సొల్యూషన్ అంటూ వైద్యులూ వీటినే సూచిస్తున్నారు.సీరమే ఎందుకంటే...మందు ఏదైనా నేరుగా చర్మంలోకి చొచ్చుకుపోతేనే కదా అక్కడున్న సమస్య సమసిపోతుంది. సరిగ్గా ఈ సీరమ్స్ విషయంలోనూ అదే జరుగుతుంది. విటమిన్లూ, ఇతర పోషకాల్లాంటివన్నీ కూడా సీరమ్‌లో చిన్న చిన్న అణువుల్లా ఉంటాయి. ఇవి చర్మంలోని లోతైన పొరల్లోకీ సులువుగా చొచ్చుకునిపోయి చర్మానికి అవసరమైన పోషకాల్ని నేరుగా అందిస్తాయి. అందుకే మరి, చాలా తక్కువ సమయంలోనే కావాల్సిన ఫలితం వస్తుందన్నమాట.ఎలా పనిచేస్తాయి...బ్లాక్ హెడ్స్, మొటిమలు, మచ్చలు, రంధ్రాలు, ముడతలు, గీతలు... ఇలా ఒక్కో అమ్మాయికి ఒక్కో ఇబ్బంది. వీటిల్లో ఒక్కో దానికి ఒక్కోరకమైన సీరం దొరుకుతోంది. చర్మం మెరవడానికి సిట్రిక్ యాసిడ్‌తో ఉండే విటమిన్ సీ సీరం, ముడతలూ, గీతలూ పోయి కొత్త మెరుపును సంతరించడానికి రెటినాల్‌తో వచ్చే యాంటీఏజింగ్ సీరం, చర్మం ప్లఫ్ఫీగా నిగారింపుతో ఉండటానికి హైలురోనిక్ సీరం... యాంటీఆక్సిడెంట్లతో చర్మం మీదున్న బ్యాక్టీరియాల్ని తొలగించే విటమిన్ ఇ సీరం... లాంటివెన్నో అందుబాటులో ఉన్నాయి. ఇంకా

## బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

బీసీలకు 42%రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా సీయం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్నూరు కాపు ముద్దు బిడ్డ మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల తెలిపారు. బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్నూరు కాపు మహిళా అధ్యక్షురాలు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పగడాల మంజుల తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలోనా, ఇప్పుడు, ఎప్పుడు కూడా బీసీలకు న్యాయం చేసే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, పదవులను ఇవ్వడంలోనైనా, సంక్షేమం విషయంలోనైనా బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. బీసీ కులాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు.

## సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదారి జలాలను విడుదల చేయించినందుకు..

## కృతజ్ఞతలు తెలియజేసిన...

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

- మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలియజేసిన...తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 /తల్లాడ (అక్షరంన్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ కి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ . తల్లాడ మండలంలో రైతు సోదరులు 15 రోజుల క్రితం వరి నార్లు పోసి నీరు లేక ఇబ్బంది పడుతున్న రైతు సోదరులు ఈ విషయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా విజయకుమార్ కి తెలియపరచగా ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర కి విన్నవించగా వారు వెంటనే స్పందించి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదారి జలాలను విడుదల చేయడం జరిగింది. రైతు సోదరులకు ఇంతటి మంచి సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తుమ్మల నాగేశ్వరరావు కి సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చొరవతో నీళ్లు రావడం పట్ల రైతు సోదరులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కావున ఎమ్మెల్యే కి మరియు తుమ్మల నాగేశ్వరావు కి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణరావు



పెద్దపల్లి టౌన్ జూలై 13 అక్షరం న్యూస్

పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరినీ చల్లగా చూస్తూ భక్తులు కోరిన కోరికలను నెరవేర్చాలని అమ్మవారిని కోరారు ఎమ్మెల్యే విజయరామరావు, పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ పెద్దమ్మ నగర్ లో వద్ద గల పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజున బోనాల మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే, ఈ సందర్భంగా మత్స్య కార్మిక శాఖ చైర్మన్ కోలిపాక నర్సయ్య, మాజీ కౌన్సిలర్ భూతాగడ్డ సంపత్ గజమాలవేసి శాలువాతో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి మరియు రాష్ట్ర ప్రజల క్షేమం శాంతి సుభిక్షం దీవెనలు ఉండాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి అనుగ్రహం నిరంతరం ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు నియోజకవర్గ ప్రజలు మరియు పెద్దపల్లి రైతాంగం సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ముదిరాజ్ సంఘం సభ్యులు ముదిరాజ్ కులస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన..





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జూలై 14 నాడు నిరుపేదలైన 3 లక్షల 29 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, నేలకొండపల్లి మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. సుర్దేపల్లి నుండి బోదులబండ వరకు 2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోనాయిగూడెం ఎస్సీ కాలనీలో 21 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, మంగాపురం తండా నుండి నాచేపల్లి బాణాపురం రోడ్డు వరకు 4 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న 2 కిలోమీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. సుర్దేపల్లి నుంచి కృష్ణాపురం వరకు ఉన్న హై లెవెల్ వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 35 లక్షలు మంజూరు చేసుకున్నామని, గ్రామంలో ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఇందిరమ్మ ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. కోనాయిగూడెం గ్రామంలో 21 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ఇప్పటి వరకు 36 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు పూర్తి చేసామని అన్నారు. కోనాయిగూడెం నుంచి ఆచార్లగూడెం రోడ్డు మరమ్మత్తు పనులకు కోటి 55 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. లిసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జూలై 14 నుండి నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల 29 వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేయనుందని అన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. సుర్దేపల్లి గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇక్కడ మరిన్ని ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక



రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ కు ముందుగానే వరద వస్తుందని, సంబంధిత ఆ యొక్క రైతులకు సాగునీరు విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మాణం పూర్తి చేస్తే ప్రతి సోమవారం ప్రభుత్వం మంత్రి చొరవతో చెల్లింపులు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రించేందుకు ప్రతి మండలంలో కమిటీ ఏర్పాటు చేశామని, పేదలు నిర్మించుకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో ఎర్రయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున స్వామి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తులు





ఓదెల/ పెద్దపల్లి జులై 13

(అక్షరం న్యూస్) ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామినీ హైకోర్టు న్యాయమూర్తులు రాష్ట్ర హైకోర్టు జడ్జి కం పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కె లక్ష్మణ్ హైకోర్టు జడ్జిలు ఎన్.వి శ్రవణ్ కుమార్ ఇ వి వేణుగోపాల్, జె శ్రీనివాస్ రావులతో పాటు జిల్లా జడ్జి సునీత కుంచాల స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఆలయానికి వచ్చిన న్యాయమూర్తులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకుల తో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేయించారు అనంతరం తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య న్యాయమూర్తులక ఘనంగా శాలువలతో సన్మానించి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు వారి వెంట వివిధ జిల్లాల బార్



అసోసియేషన్స్ అధ్యక్షులు మరియు అడ్వకేట్స్ పాల్గొన్నారు

# సిఎం దృష్టికి ఖమ్మం ఇళ్లస్థలాల సమస్య

# వాస్తవాలను ప్రజలకందించాలి..






- విలువలు పాటిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుకోవాలి..
- పొలం ఉన్న వారు కలం వదిలి హలం
- పట్టి జీవితం మెరుగు పరచుకొండి..
- ఘనంగా టియూడబ్ల్యూజె(ఐజెయు) నగర కమిటీ మహాసభ లో
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర మహాసభ జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం నగర అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగింది. లిఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు భంగం కలింగించకుండా చూసే బాధ్యత జర్నలిస్టులకుందన్నారు. వాస్తవాలను ప్రజలకందించి వృత్తిని విలువను పెంపొందించుకోవాలన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులతో తనకెంతో అనుబంధం ఉందన్నారు. వారి సమస్యలు తెలుసని తప్పకుండా ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికే కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సిఎంను కలిసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.పొలం ఉన్న వారు కలం వదిలి హలం పట్టి జీవితం మెరుగు పరచుకోవాలని తుమ్మల హితవు పలికారు. హెల్త్‌కార్డులు, అక్రిడేషన్లు, పెన్షన్లు తదితర సమస్యలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఐజెయును అభినందించారు.

ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను చేర్చండి : రాం నారాయణ.హ

ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను కూడా చేర్చాలని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ కోరారు. లినగర మహాసభలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు, ఖమ్మం ఇళ్లస్థలాల జీఓకు సంబంధం లేదన్నారు. హెల్త్‌కార్డులు పని చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.లి వెంటనే అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టులపై జరిగే దాడులను నియంత్రించాలని కోరారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి శివానంద, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, సీనియర్ జర్నలిస్టు నలజాల వెంకట్రావ్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం



అప్పారావు, ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కమతం శ్రీనివాస్, డెస్క్ జర్నలిస్టు అధ్యక్షులు కొమ్మినేని ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్టులు భూపాల్, మహేందర్, మెహియుద్దీన్, నామా పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ గీతాపాలాపనతో మహాసభ ప్రారంభమైంది. ఇటీవల కాలంలో అశువులు బాసిన జర్నలిస్టులకు సంతాప తీర్మానం కనకం సైదులు ప్రవేశపెట్టగా మహాసభ 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించింది. నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

### పలు సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతి..

మహాసభలో మంత్రి తుమ్మలకు జర్నలిస్టుల సమస్యలపై టియూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు వినతి పత్రం అందచేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్లస్థలాల నిమిత్తం గత ప్రభుత్వం కేటాయించిన భూమిని స్తంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీకి అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. అలాగే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా పిఆర్ఓ లేదా లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.

### ఖమ్మం నగర కమిటీ ఎన్నిక..

టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుకుపల్లి శ్రీనివాసరావు(సూర్య), ప్రధాన కార్యదర్శిగా జనర్దనాచారి(నవభూమి), కోశాధికారిగా ఏలూరు వేణుగోపాల్(న్యూస్‌బూమ్) ఎన్నికయ్యారు.

### ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక..

టియూడబ్ల్యూజె(ఐజెయు) అనుబంధమైన ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మనం), ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి(ముద్ర) ఎన్నికయ్యారు.

### ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీ ఎన్నిక..

ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండ్ల రాంబాబు(10 టివి), ప్రధాన కార్యదర్శిగా కారుమంచి శ్రీనివాస్(సాక్షి టివి), కోశాధికారి వందనపు ఉమేష్(స్టూడియో ఎన్) ఎన్నికయ్యారు.






## మృతుల కుటుంబాలను పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్ ...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ మాతృమూర్తి ధరావత్ గమ్లి, రేపల్లెవాడ గ్రామానికి చెందిన బానోత్ వీరన్న తండ్రి బానోత్ తావుర్య ఇటీవల వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. మాజీ జెడ్పిటిసి, డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికుమారులు భానోత్ వీరన్న భానోత్ బద్రు బానోత్ బాలాజీ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. గ్రామాలలోని కొంతమంది అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కాంగ్రెస్ పార్టీ అంటే జీవనది లాంటిదని స్వాతంత్రం రాకముందు నుండి ఉన్న పార్టీ అని, మధ్యలో వచ్చిన పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేవని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాల వారితో పాటు ఇతర వర్గాలకు సైతం శాశ్వతంగా గుర్తుండిపోయే పథకాలను అమలు చేస్తుందని దానిలో భాగంగా ఉచిత విద్యుత్తు, 108, ఫీజు రియంబర్స్మెంట్, రూపాయికి కిలో బియ్యం పథకం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు గతంలో కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇచ్చిందని, రాష్ట్రంలో రేపటినుండి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి పథకం అమలవుతుంటే చూసి



ఓర్వలేని ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక అనవసర అబాండాలు వేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, అంబడిపూడి సత్యం, గుగులోతు రవి భూక్య నాగేంద్రబాబు బొమ్మగాని ఉపేందర్, మేకల మల్లికార్జున్, ఉబ్బని నాగార్జున, బోడ రాజేష్ గుగులోత్ గోపి బట్టు నాను, బట్టు ఎన్టీఆర్ బట్టు రాము మరియు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా గా మట్టి తవ్వకాలు

- అధికారుల అండదండలతోటే ఈ తవ్వకాలు ?
- చోద్యం చూస్తున్న అధికారులను అంటున్న ప్రజలు



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 13/(అక్షరం న్యూస్ ):-కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.గత కొన్ని నెలలుగా జెసిబి లతో పట్ట పగలే మట్టి తవ్వి దంపుగా ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకుంటున్న తీరు శోచనీయం.గతంలో ఇలాంటి వార్తలు వ్రాసినప్పటికీ స్పందించని రెవెన్యూ అధికారులు అలుసుతో,

అధికారులు పట్టింపు లేకుండా కనీస ఎంక్వయిరీ లేకపోవడంతో మట్టి తవ్వకాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. ఆదివారం నాడు సెలవు దినం కావడంతో మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి. అక్రమాలు కళ్లకు కట్టినట్టుగా కనిపించినప్పటికీ చూసి చూడనట్టుగానే అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారులు అండదండతోటే అక్రమ నిలువలు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకొని అక్రమ మట్టి నిల్వలపై మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారులతో దాడులు నిర్వహించినట్లయితే ఇలాంటి అక్రమ తవ్వకాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక..

- అధ్యక్షులుగా నామా పురుషోత్తం
- ప్రధాన కార్యదర్శి గా శీలం శ్రీనివాస్
- కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మనం), ప్రధాన కార్యదర్శి గా శీలం శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి(ముద్ర) ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం జెడ్పి కార్యాలయంలో టీయూ డబ్ల్యూ జె(ఐ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రాం నారాయణ మాట్లాడుతూ ఖమ్మం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన కమిటీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అందాలకే విందు.. కుషిత వీడియో వైరల్



అచ్చ తెలుగు సోయగం కుషిత కల్లపు రెచ్చిపోయింది. ఎప్పుడూ చీరకట్టులో మన పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ సందడి చేసే ఈ హైదరాబాదీ బ్యూటీ ఎలాంటి డ్రెస్ వేసుకున్నా అందులో ఒదిగిపోయి తన అందంతో ఎదుటి వారిని మెస్మరైజ్ చేసేది.

అప్పుడప్పుడు చూయించి చూయించనట్లు అందాల ప్రదర్శిస్తూ వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఒక్కసారిగా రూట్ మార్చి ఆకాశమే హద్దుగా చెలరేగి పోయి అందాలను బాహాటంగా పరుస్తూ చూసే వారికి షాకిచ్చింది.

ఇప్పటి వరకు ఓ మూడు నాలుగు సినిమాల్లో హీరోయిన్ గా చేసిన బ్యూటీ ఎక్కడా సరైన గుర్తింపు రాక పోయినప్పటికీ సోషల్ మీడియాలో మిలియన్‌కు పైగానే ఫాలోవర్లను సంపాదించు కుంది. తాజాగా నిర్మాత ఎస్కేఎన్, దర్శకుడు మారుతి కాంబోలో వస్తున్న త్రీ రోజెస్ వెబ్ సిరీస్ సీక్వెల్‌లో ఓ రోజ్‌గా నటిస్తున్న ఈ భామ దానికి సంబంధించిన గ్లింప్స్‌లోనే హీట్ పెంచింది. ఆపై గత ఆరు నెలల నుంచి గ్లామర్ ప్రదర్శణలో పట్టా పగ్గాలేకుండా ఓ రేంజ్‌లో ఫుల్ మీల్స్ పెడుతూ మగ పుంగవులకు నిద్ర లేకుండా చేస్తోంది.

తాజాగా హాలీడే ట్రిప్‌కు వెళ్లిన ఈ బ్యూటీ అక్కడ కేవలం చిన్న గుడ్డ పీలకతో ఎద అందాలను టైట్‌గా బిగించి వీధులన్నీ కలియ తిరుగుతూ కల్లోలం రేపింది. వంటి పై భాగంలో, నడుముపై లైవ్‌లో కలర్ ఫుల్‌గా టాటూస్ వేయించుకుని ఎంజాయ్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోను సైతం పోస్టు ఈ చేసిన ఈ చిన్నది కాసేపటికే ఆ వీడియోను డిలీట్ చేసి దాని స్థానంలో ఫొటోలు షేర్ చేసింది. ఇప్పుడు ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట దుమారమే రేపుతున్నాయి. మీరూ ఓ లుక్కేసి మీ కనులారా ఆస్వాదించండి మరి.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

- శ్రీకాంతా చారి తల్లి కాసోజు శంకరమ్మ
- ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..
- రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన..
- తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 13 (అక్షరంన్యూస్)

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీ యూజేఏసీ) రాష్ట్ర నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమర వీరుల స్థూపం వద్ద నూతన కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి కసోజు శంకరమ్మ, అన్వర్ పటేల్ లను సలహాదారులుగా నియమించారు. ఈ రాష్ట్ర కమిటీ ఛైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య, మరొక ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ రసీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి కృష్ణ, కోయ వెంకట నారాయణ, తునికిపాటి చారి, అన్నిజిల్లాల నుంచి మరో పది మందిని ఎన్నుకున్నారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కోతి మాధవి రెడ్డి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా షేక్ పక్రుద్దీన్, కార్యదర్శులుగా అంబాల రామారావు, అంగిడి బిక్షం, కొత్త వెంకట రెడ్డి, ఉల్లంగి పద్మ, షేక్. అబ్జల్, ఉల్లోజు వెంకన్న, రామాంజనేయులు, జంపని అంజయ్య, బొల్లికొండ పాపయ్య, కుక్క సత్యం, వడిత్యా రాజేష్ నాయక్, చెరుకూరి శ్రీలక్ష్మి, కాలింగ్ గురువయ్య, మందడి వెంకటేశ్వర్లు, కుర్రి ముత్తయ్య తదితరులను రాష్ట్ర కమిటీకి తీసుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో వీరులు బలయ్యారని, వారి ప్రాణత్యాగాలు పాలకులకు కానరావడం లేదా అని అన్నారు. చేతికందిన బిడ్డలు ప్రాణాలు కోల్పోయి.. దిక్కులేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు దొరకడం లేదనీ సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వతంత్ర సమరయోధులను సత్కరించుకున్న దేశం మనదని, స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ప్రాణ త్యాగాలు సరిపోవా..? అని.. సాధించుకున్న తెలంగాణలో కూడా ఇంకా ప్రాణ త్యాగాలు చేయాలా అని ప్రశ్నించారు. కత్తి మనవాడి చేతిలో ఉంటది కానీ ఆంధ్రా వాడు వచ్చి పొడిచిపోతాడు అన్న చందంగా.. మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేసిండని, కాళేశ్వరం సంగతి కూడా అంతే జరిగిందని, డబ్బు మనదైతే.., ఆంధ్రా కాంట్రాక్టర్ వచ్చి మొత్తం కూలిపోయేలా కట్టి పోయారని సోమయ్య ఆరోపించారు. కెసిఆర్ పైన వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే.., రేవంత్ రెడ్డి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చేశారని, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ముక్కలు చెక్కలు చేశారని, రానున్నరోజుల్లో ముసి సుందరీకరణ కోసం చేయనున్న పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి ఆగం చేయదని గ్యారంటీ ఉందా? అని బత్తుల సోమయ్య ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా.., తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పక్కనే ఉన్న జార?ండ్ రాష్ట్రంలో పోరాడిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని, స్వరాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు కావస్తున్నా ఉద్యమకారుల కన్నీళ్లు తూడిచిన పాపాన పోలేదని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల తల్లిదండ్రుల ఆక్రందన పాలకులకు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేము మీ ఆస్థులేమన్నా అడుగుతున్నామా..? మా హక్కులే కదా అడిగేది అని బత్తుల అన్నారు. మీరు వృథా చేస్తున్న ప్రజాధనంతో పోల్చుకుంటే.. మాకు కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత? అని అన్నారు. ఉద్యమ కారులంటే ఎంత చులకనగా చూస్తున్నారని, గడ్డిపోచల్లా తీసిపారేయకండని.., గడ్డిపోచలన్నీ ఏకమైతే.. ఏం జరుగుతుందో.. చూపిస్తామని ఈ సందర్భంగా సోమయ్య హెచ్చరించారు. సామరస్యంగా, సౌమ్యంగా అడుగుతున్నాం. ఇప్పటికైనా ఓ ప్రకటన చేయాలని, ఇప్పటిదాకా సంయమనం పాటించామని, తెలంగాణ ప్రజల ఓపిక నశిస్తే ఏమి జరిగిందో .. ఎలా తిరుగుబాటు చేశారో.. ఒక్కసారి గుర్తు చేసుకోవాలని బత్తుల సోమయ్యా హితవుపలికారు.

## సిద్ధార్థ్ '3 బీహెచ్‌కే' ఎలా ఉందంటే

సిద్ధార్థ్ జయాపజయాలతో పని లేకుండా వరుస సినిమాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆయన హీరోగా వచ్చిన చిత్రం '3 బీహెచ్‌కే'. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు. శరత్‌కుమార్, దేవయాని, సిద్ధార్థ్ తల్లిదండ్రులుగా నటించారు. చైత్ర జె ఆచార్ హీరోయిన్. తమిళ, తెలుగు భాషల్లో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సొంత ఇంటి కల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం.

కథ

వాసుదేవ్ (శరత్ కుమార్), శాంతి (దేవయాని) మధ్యతరగతి దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు, ప్రభు (సిద్ధార్థ్), ఆర్తి (మీథా రఘునాథ్). సొంత ఇల్లు కొనుక్కోవాలనేది వాళ్ళ కల. ప్రభు పదో తరగతిలో ఉన్నప్పటి నుంచి బీటెక్ పూర్తి చ్టేస వరకు...ఆ తర్వాత ప్రభు పెళ్లి వరకు... వాసుదేవ్ కుటుంబం ఎన్నో సార్లు ఇల్లు కొనాలని అడ్వాన్స్ ఇవ్వడానికి వెళ్లి ఆర్థిక పరిస్థితి సహకరించక , ఆ కల కలగానే ఉండిపోతుంది. ఇంతకీ ప్రభు ఇల్లు కొన్నాడా? సొంత ఇల్లు అనేది ఓ గౌరవం అని నమ్మే తన తండ్రి కోరిక నెరవేరిందా? ఈ మధ్యలో ఆర్తి పెళ్లి ఆ తర్వాత వచ్చిన సమస్య, ఐశ్వర్యతో ప్రభు ప్రేమ ఇవన్నీ ఎలా నడిచాయి అన్నది తెరపైనే చూడాలి.

**విశ్లేషణ:**

ప్రతి మధ్య తరగతి కుటుంబం ఎదుర్కొనే సవాళ్లే ఈ సినిమా. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలనే ఓ మధ్య తరగతి కుటుంబం కథ ఇది. కథగా కొత్తది ఏమీ కాదు. కానీ దర్శకుడు ఆద్యంతం మిడిల్ క్లాస్ ఎమోషన్ మీద కథ కనిపించాడు. దిగువ మధ్య తరగతి కుటుంబం పడే స్ట్రగుల్స్, సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవడం, పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలి అనే తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తారు అనేది దర్శకుడు చాలా హృద్యంగా చూపించారు. అలాగే జాబ్ సంపాదించుకోవడం, చెల్లి కోసం త్యాగం, నచ్చిన పని చేస్తే అందులో ఉండే కిక్కు ఇలాంటి ఎమోషన్స్ ఎన్నో ఈ సినిమాలో ఉన్నాయి. ఈ జానర్ కథలన్నీ దాదాపుగా ఇలాగే ఉంటాయి. దర్శకుడు ఈ కథలో ఎమోషన్స్ క్యారీ చేయగలిగారు కానీ అంతకుమించి కొత్తగా ఏమీ చూపించలేదు. సమస్యలు అన్నీ వరుసగా రావడం.. ఇలా మధ్య తరగతి కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలన్నీ ఈ చిత్రంలో చూపించి ఎమోషన్స్ ఓవర్ డోస్ అన్న భావన కలిగేలా చేశారు. అయితే ప్రారంభం నుంచి చివరి వరకూ కథ స్లోగా సాగుతుంది. శరత్ కుమార్ సన్నివేశం వచ్చిన ప్రతిసారీ సాగదీతగానే అనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి తండ్రి మాటే విని బలవంతంగా నచ్చని పని చేస్తూ ఉండే కుర్రాడు ఫైనల్‌గా తనకు నచ్చిన పని చేసి ఎలా సక్సెస్ అయ్యాడు అనే దానితో సినిమాకు ముగింపు పలికారు. ఇక ఆర్టిస్టుల విషయానికొస్తే.. మిడిల్ క్లాస్ అబ్బాయిగా సిద్ధార్థ్ ఒదిగిపోయారు.

# ఉన్నత లక్ష్యంతో యువ వికాసం..

- పాఠశాల నుండి విద్యార్థులు విద్యా నైపుణ్యాలు పెంచాలి..
- ముఖ్యఅతిథి డాక్టర్ కాపామురళీకృష్ణ..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై/13 వైరా (అక్షరంన్యూస్)

వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహించారు లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్టిక్ గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ ఉన్నత లక్ష్యంతో యువ వికాస కార్యక్రమం లో భాగంగా లక్ష మంది విద్యార్థులను కలిసి వారి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నూతన లయని స్టిక్ ఇయర్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్రైనర్స్ వర్క్ షాప్ ను కార్యక్రమం ముఖ్య అతిథి ఫాస్ట్ జిల్లా గవర్నర్ డిస్టిక్ మోనిటరీ యూత్ ఫోర్స్ లీడ్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కాప మురళీకృష్ణ సహకారంతో వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాల నుండే విద్యార్థులు విద్య నైపుణ్యాలను పెంచాలని ఉద్దేశంతో లక్ష మంది విద్యార్థులను కలిసి వారికి అవగాహన కల్పించాలని యు వ వికాస కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఇది యువతకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని సమాజంలో అనేక చెడు వ్యసనాలకు తప్పు దోవబడుతున్న అ విద్యార్థులకు భవిష్యత్తుపై ఒక అవగాహన పెంచే విధంగా ఈ వర్క్ షాప్ మోటివేషన్ ద్వారా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాప్ లో మోటివేషన్ స్పీకర్లు మారోజు రమేష్ నందూరి సుబ్బారావు ను నీ సుదర్శన్ మాట్లాడుతూ యువత వారి భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దుకోవాలో చెడు అలవాట్లకు లోను కాకుండా లక్ష్యంతో ఎలా ముందుకెళ్లాలని విషయంలో వర్క్ షాప్ లో ట్రైనర్స్ కు శిక్షణ ఇచ్చారు జిల్లా యూత్ ఎక్స్చేంజ్ క్యాంపు ఎంపవర్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర మాడ శ్రీనివాస మాట్లాడుతూ ట్రైనర్స్ ప్రతి జూనియర్ కళాశాల ప్రభుత్వ కళాశాల ఎస్సీ హాస్టల్స్ బీసీ హాస్టల్స్ లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు యువ వికాసం మీద మోటివేషన్ క్లాసులు శిక్షణ తీసుకున్న ట్రైనర్స్ పిల్లలకు భవిష్యత్తు మీద ప్రస్తుత సమాజంలో అనేక రుగ్మతలకు పక్కదారి పడుతున్న యువతకు యువ వికాసం ద్వారా శిక్షణ అందించి వారిని మోటివేట్ చేయాలని సూచించారు. ఈ యువ వికాస్ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు దారా కృష్ణారావు సిహెచ్ వి శివప్రసాద్ మాట్లాడుతూ




ఈ సంవత్సరం గవర్నర్ మదన్ మోహన్ రేపాల తీసుకున్న ఒక మంచి కార్యక్రమం అని యువత మోటివేషన్ కు ఇటువంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్స్ చలువాది నగేష్ సాతులూరి సత్యనారాయణ జిల్లా క్రియో క్యాబినెట్ విజన్ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శామ్ బాబు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా జి ఈ టి కోఆర్డినేటర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి రీజియన్ సెక్రటరీ జిల్లా ఎడిటోరియల్ బోర్డు అసోసియేటెడ్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ లు చింతోజు నాగేశ్వరావు పెనుగొండ రమేష్ బెల్లంకొండ శ్రీనివాసరావు పల్లె వెంకటేశ్వర్లు దోబగుంట్ల దుర్గారావు కురిచేటి శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు వెలిడి జగన్ మోహన్ రావు జంగా సత్యనారాయణ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ భూమేష్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూత ల బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నా పి ఆర్ ఓ పులి కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సంరక్షణకు కృషి చేయాలి





## రాష్ట్ర హై కోర్టు జడ్జి జస్టిస్ కే లక్ష్మణ్

ఓదెల/ పెద్దపల్లి జూలై 13(అక్షరం న్యూస్)

ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థపెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి ప్రస్తుతం ఓదెల కోర్టులో ఉన్న పెండింగ్ మొత్తం కేసులు 1236 అందులో 419 సివిల్ కేసు దావలో ఉన్నాయి మరియు 807 కేసులు క్రిమినల్ కేసులు ఉన్నవి అని న్యాయమూర్తి అన్నారుఓదెల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జిన్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి కం పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జీలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర హై కోర్టు జడ్జి కం పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ,లి ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని , న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. చట్టం కింద నివారణ కోర్టు ప్రతి పౌరుడికి అందుబాటులోకి ఉండాలని ఆ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు సాధించాలని ఉద్దేశంతో ఈ కోర్టును అందుబాటులోకి తేవడం జరిగిందని ఈ ప్రాంతం పౌరులు కక్షకారులు ఎంతో దూరం అవసరం లేకుండా న్యాయం జరగడానికి మీ ముందుకు వచ్చిందని ఓదెలపోటు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు దీనితో న్యాయవాదులు అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారున్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమానంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో ముద్దుల గంగయ్య తాసిల్దార్ ధీరజ్ కుమార్ డిసిపి కర్ణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి పెద్దపెల్లి సిఐ తోపాటుపెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు హుజరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు తోపాటు సూపర్డెంట్ బి కొమురయ్య స్థానిక అడ్వకేట్స్ అంబాల కుమార్ సర్వోత్తమ రెడ్డి దొడ్డిపల్లి సూర్యనారాయణ దొడ్డిపల్లి సారయ్య స్థానిక నాయకులు చీకట్ల ముండయ్య ఆకుల మహేందర్ గోపి నారాయణరెడ్డి తోపాటు వివిధ జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





## పాలేరు రిజర్వాయర్ దిగువ భాగంలో నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ యూటి నిర్మాణం అలస్యం కుముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలి ..

- సీతారాము పాలేరు అనుసంధానం పనులు తిరిగి ప్రారంభించక పోతే రైతు ఉద్యమం ..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 14 /వైరా (అక్షరంన్యూస్ )

బోనకల్:- గత సెప్టెంబర్ 1వ తేదీ పాలేరు రిజర్వాయర్ దిగువ భాగంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ యూటి భారీ వరదల కు కూలిపోయింది, తాత్కాలిక మరమత్తుల తో సాగర్ ఆయకట్టు కు నీరు అందించారు.ఏప్రిల్ 15న నాగార్జునసాగర్ నుంచి సాగు నీరు సరఫరా నిలుపుదల చేసిన ప్రభుత్వం మే 15వ తేదీ వరకు కూలిన యూటీ నిర్మాణం కోసం టెండర్లు పిలవలేదని రాంబాబు అన్నారు,దీని మూలంగా వ్యవసాయ సీజన్లో సాగర్ నీటి సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని ఇందుకు ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. జూన్ నెలలో యూటి నిర్మాణం పనులు ప్రారంభం చేయడం వల్ల వ్యవసాయ సీజన్ ప్రారంభం అయి కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు, వరద వస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు లలో ఆశించిన మేరకు నీటి నిలవ ఉన్నప్పటికీ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు నీరు సకాలంలో ఇచ్చే అవకాశం లేకుండా పోయింది అని అన్నారు, వర్షాలు వరదలు వచ్చిన ఆటంకం లేకుండా యూటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లు ప్రారంభించి ఖమ్మం జిల్లాలో రెండు మండలాల్లో సాగుభూములుకి సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్న మంత్రులకి కృతజ్ఞతలు చెబుతున్నామని కానీ అదే సమయంలో పాలేరుకి సీతారామ ప్రాజెక్టు అనుసంధానం పనులు తిరిగి వెంటనే ప్రారంభించక పోతే పాలేరు, ఖమ్మం ,మధిర నియోజకవర్గ రైతులను కదిలించి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి సోసైటి ఛైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు కిలారు సురేష్, చల్లగుండ్ల రాం నర్సయ్య, హనుమంతరావు, పెద్దప్రోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టులు బలపడుతున్నారు

- యర్రా శ్రీనువాసురావు , నర్రా రమేష్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 14 (అక్షరంన్యూస్)

అమెరికా అహంకారం రోజురోజుకీ పెరుగుతోంది అని, అన్ని దేశాలపై పెత్తనం కోసం ప్రయత్నం చేస్తుంది అని, దాని అహంకారానికి సవాల్ విసేరది మాత్రం కేవలం సోషలిస్టు దేశాలు , కమ్యూనిస్టు దేశాలు మాత్రమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, జిల్లా సీనియర్ నాయకుడు నర్రా రమేష్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం సుందరయ్య భవన్ లో జరిగిన ఖమ్మం వన్ టౌన్, మరియు టూ టౌన్ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో యర్రా శ్రీనువాసురావు, నర్రా రమేష్ ఆదివారం క్లాస్ లను బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టులు బలపడుతున్నారు అని , క్రమంగా కమ్యూనిస్టు దేశాలు పెరుగుతున్నాయి అని తెలిపారు. ప్రపంచ దేశాలపై అమెరికా తన ఆధిపత్యాన్ని చలాయించాలని చూస్తుంది, ఇరాక్ పై దాడి దాంట్లో భాగం అని విమర్శించారు.ప్రపంచంలో ప్రస్తుతం కొన్ని దేశాలలో యుద్ధం జరుగుతుంది ఒకటి ఇజ్రాయిల్ పాలస్తీనా మీద యుద్ధం చేస్తుంది అని సుమారు గాజాలో ఇప్పటివరకు 55,000 మంది ఆ యుద్ధంలో చనిపోయారు అయినా కానీ యుద్ధాన్ని ఆపడం లేదు, అని దీనికి పూర్తిగా మద్దతుగా అమెరికా ఇజ్రాయులకు సహకరిస్తుంది ఇజ్రాయిల్ కు ఆయుధాలు అందజేస్తా ఉంది. అని ఆరోపించారు , ఇంకొక దేశం ఇరాన్ పై కూడా ఇజ్రాయిల్ యుద్దానికి దిగుతుంది అని , అక్కడ ఉన్న సహజ వనరులు చమురు నిల్వలను తన వశపరచుకోవడానికి అమెరికా ప్రయత్నాలు చేస్తుంది అని అన్నారు. ఇరాక్ పై అమెరికా పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు.అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రపంచం మీద చలాయించాలని చూస్తుంది అని కానీ ఇప్పుడిప్పుడే అమెరికా చుట్టుపక్కల ఉన్న క్యూబా వెనిజులా ఇంకా ఇతర దేశాలు చైనా సోషలిస్టు దేశాలుగా ఏర్పడ్డాయి అని తెలిపారు. చైనా ఇంకా కొద్ది కాలంలో అమెరికా కంటే ముందుగా అభివృద్ధి పథంలోకి వెళుతుంది అని తెలిపారు . అమెరికా అధ్యక్షుడు ట్రంపు అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడ విదేశీ విద్యార్థుల పైన విదేశీయుల మీద అమెరికాలో స్థానం లేదంటూ వాళ్ళని మరీ చేతులకి కాళ్లకు సంఖ్యలు వేసి వాళ్ళ సొంత దేశాలకు బలవంతంగా పంపించు వేస్తుంది దేనిని ప్రపంచ దేశాలు మొత్తం కూడా వ్యతిరేకిస్తున్నాయి అని తెలిపారు. అమెరికా ప్రజలు సుమారు 20 లక్షల వరకు ఆయన చేసే విధానాలపై నిరసన వ్యక్తం చేశారు అని గుర్తు చేశారు. అమెరికా ఇప్పటివరకు 36 లక్షల కోట్ల డాలర్లు అప్పుల్లో కూరుకుపోయి ఉంది అలాగే అమెరికాలో 2 లక్షల కోట్ల డాలర్లు లోటు బడ్జెట్ లో ఉంది అంటే రాబోకాలంలో అమెరికాలో నిరుద్యోగం పేదరికం చాలా విపరీతంగా పెరిగే అవకాశం ఉంది ఇప్పటికైనా ట్రంపు విధానాలు మార్చుకోకుంటే ప్రపంచ దేశాలు మొత్తం కూడా అమెరికాని దెబ్బతీసే క్రమంలో ఉంటాయి అలాగే ఇక్కడ మోడీ ప్రభుత్వం కూడా చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా మతతత్వాన్ని ప్రజల్లో రెచ్చగొట్టి హిందువులకు ముస్లింలకు మధ్య క్రిస్టియన్లకు మధ్య గొడవలు సృష్టించి లాభం పొందాలని చూస్తుంది బిజెపి పార్టీ కాబట్టి రాబోవు కాలంలో మతతత్వాలకు ఘర్షనులకు లోను కాకుండా సిపిఎం పార్టీ వర్గ పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగులు మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణపు మధుకి సన్మానం...





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 14/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల కేంద్రంలోని నూతనకల్ నివాసి రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య కుమారుడు కళ్యాణపు మధు ఈనెల తొమ్మిదవ తేదీన కాకతీయ యూనివర్సిటీ పరిధిలో న్యాయవాద కోర్సుల్లో (ఎల్ఎల్ఎం) రెండు



గోల్డ్ మెడలు సాధించిన సందర్భంగా సిపిఎం తల్లాడ మండల కమిటీ కళ్యాణపు మధుకి ఆయన స్వగృహంలో శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ఖమ్మం జిల్లా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన చింతలపూడి జగ్గయ్య కుమారులు చింతలపూడి రాజారావు చింతలపూడి వీరభద్రరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో మరింతగా రాణించి పేద ప్రజలకు న్యాయ సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య శీలం పకీరమ్మ సాయిని ప్రకాష్ రావు అనుముల కృష్ణయ్య కర్ల కంటి శ్రీనివాసరావు వంగూరి లోకేశ్వరరావు కళ్యాణపు నాగేశ్వరరావు పసుపులేటి వెంకటేశ్వర్లు వంగూరి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక






- అధ్యక్షుని గా పిట్ల విట్టల్

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-13(అక్షరం న్యూస్)

ముస్తాబాద్జిమండల కేంద్రంలో ఆదివారం రోజు ముదిరాజ్ సంఘం భవనంలో అధ్యక్షుని ఎన్నిక రసవత్తంగా జరిగింది ముదిరాజ్ సంఘం పెద్దమనుషుల సమక్షంలో మండలం లోని24 గ్రామాల ముదిరాజ్ సంఘానికి చెందిన 24 ఓటర్లతో కూడిన ఎన్నిక జరగగా అధ్యక్షుని పోటీలో ఇద్దరు అభ్యర్థులు పిట్ల విట్టల్, చాడ శ్రీనివాస్ బరిలో పోటీగా ఉన్నారు.

ఈ పోటీలో మండల కేంద్రానికి చెందిన విట్టల్ రెండు ఓట్ల మెజార్టీ విజయం సాధించి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు ఎన్నడు లేని విధంగా ఓటింగ్ విధానంలో అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించడం ఇదే తొలిసారి అని ముదిరాజ్ సంఘం పెద్దలు కొనియాడారు ప్రస్తుతం కాలంలో ఓటింగ్ నిర్వహించి అధ్యక్షునిగా ఎన్నుకోవడం మంచిదని ఎన్నిక నిర్వహించిన పెద్ద మనుషులు తెలిపారు. గతంలో సంఘం పెద్దమనుషులు ఒక వ్యక్తికి నామకరణం చేయంగా అదే వ్యక్తి అధ్యక్షునిగా కొనసాగే వారు ఇప్పటి రోజులు మనుషులకు అర్థమయ్యే విధంగా ఎన్నికల జరగడం మంచిదే అని సంఘ పెద్దమనుషులు కొనియాడారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులుగా పిట్ల విట్టల్ ఉపాధ్యక్షులు .కంచం నరసింహులు, .జింక మల్లేశం, .ఈర్ల విద్యాధర్, .గాడిచర్ల రామచంద్రం,

ప్రధాన కార్యదర్శి. జింక పవన్, జెల్లా శ్రీకాంత్,లి

సహాయ కార్యదర్శి .జాల బిక్షపతి .నిమ్మల రాములు .గీస బిక్షపతి 4సోమరిపేట నర్సింలుకోశాధికారి బోయిని గంగాధర్,లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ముదిరాజ్ సంఘం అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ. సంఘం అభివృద్ధికి ఐక్యత భావంతో తమ సహాయ సహకారాలు సంఘానికి అందిస్తూ ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ముదిరాజుల ఆర్థిక అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడానికి సంఘానికి సహకరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లోసంఘం నాయకులు మాజి మండల అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గాడిచర్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్షునికి కార్య వర్గానికి ముదిరాజ్ సంఘ సభ్యుల నుండి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి ..మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 14 (అక్షరంన్యూస్)

తెలుగు సినీ రంగానికి నాలుగు దశాబ్దాలకు పైగా అపూర్వమైన సేవలందించిన ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి తీవ్ర విషాదాన్ని కలిగించిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కోటా శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల హృదయాలలో ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన నటుడని, తన విలక్షణ నటనతో ప్రతి పాత్రకు ప్రాణం పోసిన ప్రతిభావంతుడన్నారు. ఆయన మరణం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, కళాభిమానులకు, ప్రజలకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, ప్రజా ప్రతినిధిగా కూడా కోటా సేవలు అందించారని, విజయవాడ తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. పద్మశ్రీ అవార్డు పొందిన కోటా ఆయన జీవితంలోనూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని నామ తెలిపారు.

## మెరీ సిస్టర్ జన్మదిన వేడుకలో పాల్గొన్న మనాలి ఠాకూర్



పెద్దపల్లి జిల్లా, జూలై 13:

ఎన్టీపీసీ గౌతమి నగర్లో గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చ్లో ఆదివారం నిర్వహించిన ప్రముఖ ఆధ్యాత్మికురాలు మేరీ సిస్టర్ జన్మదిన వేడుకలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ప్రార్థనల్లో భాగస్వామిగా మారి, మేరీ సిస్టర్కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆమె చేసిన ఆధ్యాత్మిక సేవలను కొనియాడుతూ, ఆరోగ్యంగా ఉండి ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు."సేవా పంథాలో నడిచే వారిని గౌరవించడమే మన సంప్రదాయం" అని మనాలి ఠాకూర్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మహంకాళి స్వామి బొంతల రాజేష్ తిప్పారపు శ్రీనివాస్ పాత పెల్లి ఎల్లయ్య ముస్తఫా, మాజీ కార్పొరేటర్లు, చర్చ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609